18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
బుధవారం | 30 అక్టోబర్ 2024 | పేజీలు 12

# ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను మరింత విచిత్రంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా ఇన్చార్జి, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఎన్డీఏ కూటమి నేతల సమావేశంలో మూడు పార్టీలకు సంబంధించిన నాయకులు సమన్వ యంతో గౌరవంగా అభివృద్ధికి కలసి పనిచేస్తున్నామని జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు. మొట్టమొదటిసారి జిల్లాకి విచ్చేసిన రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఘనంగా సత్కరించి అభినందించారు. అనగాని సత్యప్రసాద్ అందరివాడుగా మూడు పార్టీల నేతలకు భేదాభిప్రాయాలు లేకుండా



నడిపించేందుకు కృషి చేయాలని కోరారు. ఎన్టీఆర్ కూటమిన్ నాయకుల అందరూ కలిసికట్టుగా ప్రభుత్వాన్ని పదేళ్ల పాటు ముందుకెళ్లే దిశగా పయనించాలని కోరారు. పార్టీలలో చిన్నచిన్న సమస్యలు ఉంటే వాటిని పక్కన పెట్టి ఓటమికి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని తెలియజేశారు. అనగాని సత్యప్రసాద్‌తో తనకు పదివేల సత్సంబంధాలు ఉన్నాయ ని, ప్రజలకు అధికారులకు వారిదిగా నిలిచి నాయకుల సమన్వయంతో రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తారన్నారు.

# కూటమి ప్రభుత్వం.. ప్రజా సంక్షేమ ప్రభుత్వం

**తిరుపతి జిల్లా అభివృద్ధికి కృషి చేస్తా**
**మంత్రి అనగాని సత్య ప్రసాద్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**
కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమ ప్రభుత్వం అని, సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో అమలుకు కట్టుబడిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని, తిరుపతి జిల్లా అభి వృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని తిరుపతి జిల్లా ఇంఛార్జి మంత్రి, రెవెన్యూ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొ న్నారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్‌లో తిరుపతి జిల్లాలో అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలుపై తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడులతో కలిసి జిల్లా అధికారులు తో తిరుపతి జిల్లా ఇంఛార్జి మంత్రి, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్‌శాఖ మంత్రి సమీక్ష సమావేశంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద రావు, ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, పులివర్తి నాని, బొజ్జల సుధీర్‌రెడ్డి, పాశిం సునీల్ కుమార్, కొరుగొండ్ల రామకృష్ణ, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ నారపు రెడ్డి మౌర్య, గూడూరు సబ్‌కలెక్టర్ రాఘవేంద్ర మీనా, జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లా ప్రగతిపై కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా, శాంతిభద్రతలపై జిల్లా ఎస్పీ వివరించగా పలువురు ప్రజాప్రతినిధులు లేవనెత్తి న అంశాలపై చర్చించారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిపై ముఖ్యమంత్రి మార్గదర్శనంలో తిరుపతి జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వసంక్షేమ అభివృద్ధి పథకాలపై శాంతి భద్రతలపై సమీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. తిరుమల వేంక టేశ్వర స్వామి కొలువైన జిల్లాలో ఇంఛార్జి మంత్రి గా తాను రావడం అదృ ష్టంగా భావిస్తున్నానన్నా రు. సంక్షేమం, అభివృద్ధి రెండు సమాంతరంగా అభివృద్ధి చెందాలని పని చేస్తున్న విజన్ ఉన్న ముఖ్యమంత్రి మన



మిగతా 2లో

# పేదల బియ్యంతో పెద్దోళ్ల దందా..!

**అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం**
**తక్కువ ధరకు కొని ఎక్కువకు అమ్మకాలు**

**పక్కదారి పడుతున్న రేషన్.. అధికారుల కనుసన్నల్లో అక్రమ రవాణా**
**నామమాత్రంగా తనిఖీలు.. పట్టించుకోని అధికారులు**




**తడ, మేజర్‌న్యూస్:** పేదల ఆకలి తీర్చేందుకు ప్రభు త్వం ఉచితంగా అందిస్తున్న రేషన్ బియ్యాన్ని పక్కదారి ప ట్టిస్తున్నారు. కొంత మంది అక్రమార్కులు లబ్ధిదారులకు ఎంతో కొంత ఇచ్చేసి దోచుకుంటు న్నట్టు ఆ రోపణలు వినిపిస్తున్నాయి. ఓ వైపు పౌరసర ఫరాశాఖ, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు చేస్తున్నా అక్రమ రవాణా మాత్రం యథేచ్ఛ గా సాగిపోతుంది. గత ప్రభుత్వంలో అప్పటి నాయకుల అండదండలతో ఈ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగగా.. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలోని కొంతమంది నాయకులను మంచి చేసుకొని వారి అండతో రాత్రికి రాత్రే రేషన్ బియ్యాన్ని వాహనాల్లో తరలిస్తున్నారు. కార్డు దారులు నుంచి రూ.10కి కొనుగోలు చేస్తున్న కొంతమంది వ్యాపారులకు రూ.16 నుంచి రూ.18కు విక్రయిస్తున్నారు. ఈ బియ్యాన్ని రీసైక్లింగ్ చేయిస్తున్న వ్యాపారులు కిలో రూ.40 నుంచి రూ.45 వరకు మార్కెట్‌లో అమ్ముకొని లక్షల రూపా యలు సంపాదిస్తున్నారు. పెట్టుబడి తక్కువ ఆదాయం ఎక్కువ కావడంతో ఈ వ్యాపారంలోకి కొత్త కొత్త

మిగతా 2లో

# డబుల్ ఇంజన్ ప్రభుత్వంతో పరుగులు పెట్టనున్న చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధి

**చంద్రగిరి ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాద రావు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**
డబుల్ ఇంజన్ ప్రభుత్వంతో చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధి పరుగులు పెట్టనున్నదని ఎమ్మెల్యే పులివర్తి నాని, ఎంపీ దగ్గుమల్ల ప్రసాద రావు అన్నారు. తిరుపతి రూరల్ మండలంలోని తనపల్లి సమీపంలో వున్న రఘునాథ్ రిసార్ట్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిని చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాద రావు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. కొత్తగా నిర్మిస్తున్న పార్టీ కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే పులివర్తి నానితో కలిసి ఎంపీ పరిశీలించారు. కొంత సమ యం చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధి గురించి ఇరువురు చర్చించుకున్నారు. ముఖ్యంగా చంద్రగిరి నియోజకవర్గంలో యువతకు ఉద్యోగా వకాశాలకల్పనకు పరిశ్రమలుతెచ్చి చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పి ంచే విధంగా ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే పులి వర్తి నాని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. చంద్రగిరి లో గత వైసిపి పాలనలో అభివృద్ధికి నోచు కోలేదని, యువతకు ఉద్యోగ భరోసా కల్పించలేదని ఎంపీ ముందు ఎమ్మెల్యేకి వివరించారు. నియోజకవర్గంలో సహజ వనరులు పుష్కలంగా ఉన్నాయని, వాటిని ఆధారంగా చేసుకొని పరిశ్రమలను ఏర్పా టు చేయగలిగితే యువతకుఎంతో ఉజ్వల భవిష్యత్తు అందించవచ్చునన్నారు. మహిళ లకు ఆర్థిక స్వావలంబన కల్పించడానికి చర్యలు చేపట్టాలన్నారు. ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు



మిగతా 2లో

# రీ పోస్ట్ మార్టంకు హైకోర్ట్ ఆదేశాలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**
అనుమానస్పద హత్యకు గురైన వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బండి చెంచయ్య అలియాస్ పోతురాజు మృత దేహానికి రీ పోస్ట్ మార్టం నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయస్థానం మంగళ వారం ఆదేశాలు జారీ చేసింది. మండలం లోని చిల్లకూరు పంచాయతీ వడ్డిపాలెం గ్రామానికి చెందిన వై.యస్.ఆర్‌సిపి కార్య కర్త బండి చెంచయ్య ఈనెల 23 తేదిన అనుమానస్పద స్థితిలో మృతి చెందారు. దీంతో మృతుని భార్య బండి ప్రమీలమ్మ మృతికి గల కారణాలు తెలుసుకోవడం కోసం రీపోస్ట్ మార్టం నిర్వహించాలని ఆంధ్ర ప్రదేశ్ హైకోర్ట్‌లో లంచ్ మోషన్ పిటిషన్ ధాఖలు చేశారు. విచారణ జరిపిన హై కోర్ట్ న్యాయస్థానం బండి చెంచయ్య మృత దేహాని కి శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (స్విమ్స్) వైద్య బృందం వారిచే రీ పోస్ట్ మార్టం నిర్వహించాలని హైకోర్టు తీర్పు నిచ్చింది. అదేవిధంగా రీ పోస్ట్ మార్టం రిపోర్టను 10రోజుల్లోపు సమర్పించాలని ఆదేశించింది.



# నవంబర్ మొదటి వారంలో నైపుణ్య గణన ప్రారంభం

**చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నైపుణ్య గణన సర్వే జిల్లాలో నవంబర్ మొదటి వారంలో ప్రారంభించటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు. మంగళ వారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో నైపుణ్య గణన పై జిల్లా కలెక్టర్ ఎంపిడిఓలు, సంబంధిత అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండల, మున్సిపల్‌స్థాయిలో ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్ల ఆధ్వర్యంలో నైపుణ్య గణనపై సచివాలయం ఉద్యోగులకు శిక్షణ ఇవ్వటం జరుగుతుంద ని తెలిపారు. సర్వే నందు 15 నుండి 59 సంవత్సరాలు వయసు గల వారి నుండి సమగ్ర సమాచారం తీసుకోవడం జరుగుతుంది, దీని ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. గ్రామ సచివాలయాలు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఇతరశాఖల సిబ్బంది స్కిల్ సెన్సస్ సర్వేలో పాల్గొంటారన్నా రు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా లోని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగుపరచటానికి వీలవుతుందన్నారు. ఆధార్ ఆధారిత ఓటీపి బయోమెట్రిక్ ద్వారా యానిమరేటర్లు వివరాలను సేకరిస్తారని, ఓటీపీని బహిర్గతం చేసే

మిగతా 2లో

# డబుల్ ఇంజన్ ప్రభుత్వంతో పరుగులు పెట్టనున్న చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టిన గడ్డ అయిన చంద్రగిరికి అన్ని విధాల తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. నియోజకవర్గంలో ఏ ఏ ప్రాంతాలలో ఏ ఏ పరిశ్రమలు పెడితే అందరికీ అవకాశాలు కలుగుతాయో అన్న విషయం పైన ఇప్పటికే పరిశీలన జరిపామన్నారు. వీలైనంత త్వరలో పరిశ్రమల ఏర్పాటుకు కార్యాచరణ ప్రారంభించినట్లు తెలిపారు. ఎమ్మెల్యేతో కలిసి నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో ఇప్పటికే పర్యటించామని మరొక్కసారి పరిశీలించి అభివృద్ధికి మార్గం సుగమం చేయనున్నట్లు వివరించారు. చంద్రగిరి అభివృద్ధికి కేంద్ర రాష్ట్రాల నుంచి పెద్దమొత్తంలో నిధులు సమీకరించే బాధ్యత ఇద్దరం తీసుకుంటామన్నారు. చంద్రగిరిని అభివృద్ధి చేసి మాకు పట్టంకట్టిన ప్రజల రుణం తీర్చుకుంటామన్నారు.



# నవంబర్ మొదటి వారంలో నైపుణ్య గణన ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

విషయంలో ప్రజలు ఎలాంటి అపోహల గురి కావద్దని సూచించారు. స్కిల్ సెన్సెస్ కోసం ఏపీ నైపుణ్య అభివృద్ధి సంస్థ ప్రత్యేకంగా రూపొందించిన నైపుణ్య యాప్ ద్వారా అభ్యర్థుల వివరాలు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఒక్కో అభ్యర్థికి 70 నుంచి 80ప్రశ్నలు నమోదు చేయాల్సి రావటంతో పది నిమిషాల వరకు సమయం పడుతుందని, ప్రజలు విద్యార్హత సర్టిఫికెట్లు ఇతర అవసరమైన సమాచారాన్ని ముందుగా సిద్ధం చేసుకుని ఉంటే సర్వే త్వరగా పూర్తి చేసే వీలు కలుగుతుందన్నారు. చిత్తూరు జిల్లాలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రతి ఒక్కరూ సచివాలయ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఈఓ రవికుమార్ నాయుడు, జిల్లా ఉపాధి కల్పనాదికారి పద్మజ, ఏపిఎస్ ఎస్డిసి సీనియర్ మేనేజర్ యన్.శ్యామ్ మోహన్, డిఎస్డిఓ గుణశేఖర్, స్కిల్ సెన్సెస్ మాస్టర్ ట్రైనర్ నాగభూషణం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# అందరి సమన్వయంతో నగరాభివృద్ధి కృషి

**ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పిలుపు**



**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన నగరాన్ని అందరి సమన్వయంతో మరింత స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్ది దేశంలో ప్రథమ స్థానంలో నిలిచేలా కృషి చేయాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. నగర అభివృద్ధికి చేపట్టాల్సిన పనులుపై మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ ఎన్.మౌర్యతో కలిసి అన్ని విభాగాధిపతులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. నగరంలో ఇంజినీరింగ్ విభాగం, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనుల గూర్చి, నగరంలో పన్నులవసూళ్ళు, టౌన్ ప్లానింగ్ ఆధ్వర్యంలో నగర సుందరీకరణకు చేస్తున్న పనుల వివరాలను ఆయా విభాగాల అధికారులతో పాటు కమిషనర్ ఎన్.మౌర్య పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఎమ్మెల్యేకు వివరించారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ అన్ని విభాగాల అధికారులతో పవిత్ర పుణ్యక్షేత్రాన్ని మరింత పరిశుభ్రంగా ఉంచేందుకు సమన్వయంతో పని చేయాలన్నారు. అభివృద్ధి పనుల్లో కార్పొరేటర్లను భాగస్వామ్యం చేసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. నగరంలోని 38 మురికివాడల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన కోరారు. నగరంలోని అంతర్గత రోడ్ల నిర్మాణం, మరమ్మతులు వెంటనే చేయాలని అన్నారు. విద్యుత్ దీపాల నిర్వహణ సక్రమంగా చేయాలని కోరారు. నగర శివారు ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వాటర్ పైప్, డ్రెయినేజీ పైప్ లైన్లు కలసి నీటి కలుషితం లేకుండా చూడాలన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్ల ఏర్పాటులో జరిగిన పొరపాట్లను గుర్తించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. యుడిఎస్, తాగునీరు, రోడ్ల నిర్మాణం, మరమ్మతులకు అవసరమైన నిధులకు సంబంధించిన ప్రతిపాదనలను రెడీ చేస్తే సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ల దృష్టికి తీసుకెళ్ళి నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలకు మేలు జరిగేలా అన్ని అభివృద్ధి పనులు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, సెక్రటరీ రాధిక, రెవెన్యూ ఆఫీసర్స్ సేతుమాధవ్, రవి, డి.సి.పి. మహాపాత్ర, వెటర్నరీ ఆఫీసర్ నాగేంద్ర, మేనేజర్ హసీమ్, డిఈలు, ఏసిపిలు పాల్గొన్నారు.

# పేదల బియ్యంతో పెద్దోళ్ల దందా..!

(మొదటిపేజీ తరువాయి)

వ్యక్తులు వస్తున్నారు. తడ మండలంలో రేషన్ బియ్యం విచ్చలవిడిగా తరలించేస్తున్నారు. ఇప్పటికైనా ఇలాంటి అక్రమ రవాణాను అధికారులు అడ్డుకొని, ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని కోరుతున్నారు. ప్రజా సంక్షేమ పథకాల ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికి చేరవేసే క్రమంలో ప్రభుత్వం కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకున్నప్పటికీ అక్రమార్కులు నిరుపేదల బియ్యాన్ని అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో పందికొక్కులు జొరబడ్డాయి. అందరి కళ్ళు కప్పి అక్రమంగా అడ్డదారిలో నిరుపేదల రేషన్ బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఏం చక్క రేషన్ బియ్యాన్ని అక్రమార్కులు ఇతర ప్రాంతాలకు లారీలు, ఆటోల ద్వారా తరలిస్తున్నారు. ఆ అక్రమ రేషన్ దందా కొందరికి పరేషాన్ అవుతున్నప్పటికీ అధికారులు మాత్రం కిమ్మనకుండా ఉండడం వెనక పలుఆరోపణ వినిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలు కడుపునిండా అన్నం తినాలని రేషన్ బియ్యాన్ని ప్రతినెల అందజేస్తుంది. కానీ పేదలకు ఇచ్చే రేషన్ బియ్యం మాత్రం వారికి చెందడం లేదు. పేదలకు చెందాల్సిన బియ్యం దొంగల పాలవుతుంది. నిత్యం తడ,బోర్డర్, అక్కంపేట, వాటం బేడు, సూళ్లూరుపేట, దొరవారిసత్రం నుంచి వందల క్వింటాల రేషన్ బియ్యం ఇతర ప్రాంతాలకు తరలిపోతుంది. కొందరు వ్యక్తులు నిత్యం రేషన్ బియ్యాన్ని అక్రమంగా లారీలు ఆటోల ద్వారా అర్ధరాత్రుళ్ళు గుట్టు చప్పుడు కాకుండా కొన్ని ప్రాంతాలకు తరలించి అక్కడ నిల్వచేసి అక్కడ నుండి లారీలు ద్వారా తరలిస్తున్నారు. అప్పుడప్పుడు పోలీసులు తనిఖీలు నిర్వహించి రేషన్ బియ్యాన్ని పట్టుకుంటున్నారు. కానీ ఈ కేసులో కేవలం డ్రైవర్‌లను మాత్రమే అదుపులోకి తీసుకుంటున్నారు. ఈ రేషన్ దందా వెనక ఉన్న బడా బాబుల పేర్లు ఏ మాత్రం బయటకు రావడం లేదు. దీంతో బడా బాబులు దర్జాగా తమ వ్యాపారం చేసుకుంటూనే ఉన్నారు. అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తుండటంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పేదోళ్ల కడుపు కొట్టి పెద్దోళ్ళు అయ్యే వారి పేర్లు బయటకు రాకుండా జాగ్రత్త పడుతున్నారు. దీంతో అనునిత్యం రేషన్ బియ్యం భారీగా తడ నుంచి ఇతర ప్రాంతాలకు తరలుతూనే ఉంది. ఇప్పటికైనా అధికారులు రేషన్ దందాను అడ్డుకుంటారో అసలు దొంగల పేర్లు బయట పెడతారో వేచి చూద్దాం.

**దళారులతో దందా..!** నిత్యం తడలో కొందరు వ్యాపారులు దళారులను నియమిస్తున్నారు. వారికి కొంత నగదును అడ్వాన్సుగా ఇచ్చి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేయాలని గ్రామాల్లోకి పంపుతున్నారు. వారు ఇంటింటికి తిరిగి సేకరించిన బియ్యంతో పాటు కొన్ని రేషన్ షాపులో డీలర్లతో కుమ్మక్కై పెద్దఎత్తున రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. తడ మండలంలో కొనుగోలు చేసిన రేషన్ బియ్యాన్ని తమిళనాడు, చెన్నై ప్రాంతాలకు తరలిస్తున్నారు. ప్రతినెల తడ నుంచి ఎన్నో లారీల చొప్పున సంతకు వ్యాపారాలు రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు సమాచారం. అయినప్పటికీ వారిపై చర్యలు మాత్రం శూన్యం. దీంతో బియ్యాన్ని అక్రమంగా తరలించేవారు మరింతగా రెచ్చిపోతున్నారు.

**అధికారుల పర్యవేక్షణ లోపం...** నిత్యం తనిఖీలు నిర్వహించాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. రేషన్ బియ్యం పై వారి పర్యవేక్షణ లేకుండా పోతుంది. దీంతో తడమండలంలో రేషన్ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది. వారిని ఎవరూ పట్టించుకోకపోవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ పేదలకు చెందాల్సిన రేషన్ బియ్యం అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. అయినా వారి దందాను ఆపే వారే లేక పోయారు.

# కూటమి ప్రభుత్వం.. ప్రజా సంక్షేమ ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్యమంత్రి అని కొనియాడారు. ముఖ్యమంత్రి మొదటగా తాను ఐదు ఫైళ్ళపై మెగా డిఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, పెంచిన పెన్షన్లు, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, స్కిల్ సెన్సస్ ఫైళ్లపై సంతకం పెట్టారని అన్నారు. దీపావళి నుండి మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ అమలుకు శ్రీకారం చుట్టామని తెలిపారు. మెగా డిఎస్సీ సుమారు 16,347 ఉద్యోగాల ఫైలుపై సంతకం చేశారని అన్నారు. పెన్షన్ల పెంపు ద్వారా పెంచిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను ఒకటో తారీఖున లబ్ధిదారుల ఇంటి వద్దనే పంపిణీ చేస్తున్నామని, తొలి రోజుననే సుమారు 95 శాతంపైగా పెన్షన్ల పంపిణీ చేయడం జరుగుతోందని, మన తిరుపతి జిల్లాలో చక్కగా అధికారులు సమన్వయంతో పెన్షన్ల పంపిణీ జరుగుతోందని అన్నారు. ప్రతి పేద వాడికి కడుపు నిండా మూడు పూటలా భోజనం పెట్టాలనే సదుద్దేశంతో నామ మాత్రపు ధర రూ.5కే పట్టణ ప్రాంతాల్లో అన్నా క్యాంటీన్లలో అందిస్తూ వాటిని ప్రారంభించడం జరిగిందనీ అన్నారు. 130 రోజుల్లో రోజుకు ఒక మంచి పని చేసేలా మంచి పథకాలు అందిస్తూ రోజుకు ఇరవై గంటలు మన ముఖ్యమంత్రి కష్టపడి పని చేస్తున్నరని కొనియాడారు. గత 5 సం.ల ప్రభుత్వంలో మన రాష్ట్రం 15 సం.ల వెనక్కు వెళ్ళిపోయిందని మన రాష్ట్రానికి పునః వైభవం తెచ్చేలా మన ముఖ్యమంత్రి అనుక్షణం పని చేస్తున్నారని తెలిపారు. ప్రపంచం మొత్తం, మన దేశం, పరిశ్రమలు ఇప్పుడు మన రాష్ట్రం వైపు చూస్తున్నాయని ఎందుకంటే విజన్ ఉన్న నాయకుడు మన సిఎం చంద్ర బాబు నాయుడు అని ప్రగాఢ విశ్వాసం వారికి ఉందని అన్నారు. రాబోయే 23 సం. లకు ప్రణాళికా వేసుకుని మన రాష్ట్రం అగ్ర స్థానంలో ఉండేలా చేయాలనే లక్ష్యంతో స్వర్ణాంధ్ర విజన్ 2047 తో ముందుకు వెళ్తున్నామని అన్నారు. ప్రజలకు ఇసుక భారం కాకూడదని ఉచిత ఇసుక పాలసీ ద్వారా ప్రభుత్వానికి ఎలాంటి ఆదాయం ఆశించకుండా ప్రజలకు అందుబాటులో ఉచిత ఇసుక అందించే దిశలో ముఖ్యమంత్రి అనేక మార్గదర్శకాలు చేశారు. సీనేరేజి కూడా తీసేసారని, ఇసుక అక్రమ రవాణా ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని చర్యలు ఉంటాయని తెలిపారు. పక్కాగా సీసీ కెమెరాల ద్వారా నిఘా ఉండాలని సూచించారు. ఉంచిత ఇసుక పాలసీ పై ఎలాంటి అపోహలు వద్దని అన్నారు. పేదలకు అందుబాటులో ఇసుక ఉండాలనే లక్ష్యమని, వారికి స్థానికంగా అందుబాటులో ఉండే ఇసుకను ఎడ్ల బండి, ట్రాక్టర్లతో వారి స్వంత అవసరాలకు తీసుకెళ్లడానికి ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు. యాప్ పారదర్శకంగా అమలుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కూటమి ప్రభుత్వంలో గత నాలుగు నెలల్లో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు అయ్యాయని తెలుపుతూ సిఎం శ్రీసిటీ నందు పలు పరిశ్రమల ప్రారంభం, భూమి పూజ చేశారని గుర్తు చేశారు. అలాగే మన తిరుపతి జిల్లాలో ఎన్నో పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని, తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వచ్చే యాత్రికులు, ఇతర అవసరం నిమిత్తం వచ్చే వారు కలిపి సుమారు లక్ష మంది ప్రతి రోజు తిరుపతి జిల్లా సందర్శిస్తున్నారని, ఈ ప్రాంతాన్ని ఆతిథ్య రంగం, పర్యాటకంగా అభివృద్ధికి ఎంతో అవకాశాలు ఉన్నాయని అన్నారు. రిసార్ట్స్ ఏర్పాటు ద్వారా కూడా ఎన్నో అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పులికాట్ సరస్సు ముఖ ద్వారం దగ్గర పూడిక తీసే కార్యక్రమంకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గత ప్రభుత్వ ఐదు సంవత్సరాలలో ఫ్రీ హోల్డ్ పేరుతో పేదవారి భూములను అన్యాక్రాంతం చేసుకున్నారని మన తిరుపతి జిల్లాలో కూడా ఇలాంటి కేసులు ఎక్కువగా ఉన్నాయని, ఫ్రీ హోల్డ్ చేసిన భూముల రిజిస్ట్రేషన్ అయిన వాటి వెరిఫికేషన్ సర్వే ప్రక్రియ జరుగుతోందని రాష్ట్ర వ్యాప్తంగా ఇంకా పూర్తి కాలేదని అందుకొరకు మరొక 15 రోజులు పొడిగించి నవంబర్ 15 నాటికి సదరు అంశంపై నివేదిక ఆధారంగా గౌరవ ముఖ్యమంత్రి కి నివేదించి తదుపరి చర్యలు చేపడతామని తెలిపారు. సదరు ఫ్రీ హోల్డ్ రిజిస్ట్రేషన్లు అధికంగా జరిగిన జిల్లాలలో తిరుపతి జిల్లా ఉన్నదని, వెరిఫికేషన్ ప్రక్రియ కొరకు7 గురు డిప్యూటీ కలెక్టర్లు ఈ పనిలో ఉన్నారని అన్నారు. అక్రమాలు జరిగిన వాటిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

శాసనసభ్యులు శాసనమండలి సభ్యులు పలు విలువైన సూచనలు ఈ సమావేశంలో ఇచ్చారని క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తామని జిల్లాను ప్రగతిలో నడిపించుటకు అన్ని విధాల చర్యలు చేపడతామని తెలిపారు. గంజాయి అరికట్టడానికి పోలీస్ జిల్లాలో చర్యలు చైతన్య పరచడం, ఎన్ఫోర్స్ చేయడం, కేసులు పెట్టడం జరుగుతోందని, మన రాష్ట్ర ముఖ్యమంత్రి గాంజా, డ్రగ్స్ రహిత రాష్ట్రం దిశగా చర్యలు తీసు కుంటున్నారన్నారు. పేద వాడిని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కట్టుబడి ఉన్నారని అన్నారు. విద్యుత్ అంశంలో కూడా స్పష్టంగా తెలియజేయడం అంటే 6400 కోట్ల భారం ప్రజలపై పెంచుతున్నారని అసత్య ప్రచారం చేస్తున్నారని, విద్యుత్ చార్జీలు పెంచాలని ప్రభుత్వానికి లేదని, గతంలో 2015-19లో మిగులు విద్యుత్ ద్వారా ప్రజలకు మెరుగైన విద్యుత్ అందించామని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచారు. గతంలో నష్టాలు ద్వారా నే ఇప్పుడు ఈ పరిస్థితి ఏర్పడినది అని తెలిపారు. ప్రతి పేద వాడికి ఆత్మగౌరవం కల్పించాలనే లక్ష్యంతో గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి ప్రజలను అభివృద్ధిలో భాగస్వాములను చేసి 4500 కోట్ల రూపాయల ప్రణాళికలతో పలు కార్యక్రమాలు చేపట్టడానికి చర్యలు చేపట్టామని అన్నారు. రాబోవు జనవరి 2025 నాటికి ఆర్ అండ్ బి రోడ్లను గుంతలు లేని రోడ్లుగా చేసే దిశలో భాగంగా కేబినెట్ నిర్ణయం తీసుకుని పనుల మంజూరుతో పాటు పనులు ప్రారంభించి చర్యలు చేపడుతున్నామని అన్నారు. అలాగే పల్లె పండుగ కింద గ్రామీణ రహదారులు బాగు చేస్తున్నామని అన్నారు. ఇన్చార్జి మంత్రిగా అన్ని శాఖలకు సంబంధించి ఎలాంటి లోటుపాట్లు ఉన్నా వాటిని సవరించి అన్ని విధాలుగా తిరుపతి జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, మంచి సమాజం ఏర్పాటుకు మన రాష్ట్ర ముఖ్యమంత్రి కట్టుబడి ఉన్నారని అన్నారు. అనంతరం మంత్రిని జిల్లా యంత్రాంగం సన్మానించడం జరిగింది.

## మర్యాద పిలుపునకు మచ్చ తెచ్చింది

### అంబేద్కర్ వాదుల ఆగ్రహం

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి, ఏర్పేడు మండలం, వికృతి మాల ప్రాంతంలో అగ్రవర్ణ నాయకులు పానకం సుధాకర్ రెడ్డి భూమి విషయంలో రెండు దళిత వర్గాల మధ్య చిచ్చు రేగింది. అంబేద్కర్ భవన్ నేత స్టార్ కృష్ణ వర్గీయులు ఒక వర్గం అయితే మరో వర్గం హేమావతికి సంబంధించిన వ్యక్తులని, ఈ భూ వివాదం కాస్త స్టార్ కృష్ణ హేమావతిని తన




డ్రైవర్ భార్య అని గౌరవంగా సంబోధించడం వల్లే రాద్ధాంతంగా మారిందని అంబేద్కర్ భవన్ నాయకులు కాకి వెంకటేష్, శ్రీకాంత్, చిన్నం కాళయ్య తదితర అంబేద్కర్ సంఘాల నాయకులు వివరించారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం మీడియా ముందు వీరు మాట్లాడుతూ ఆదివారం ఇదే ప్రెస్‌క్లబ్లో తమ నేత స్టార్ కృష్ణపై హేమవతి చేసిన ఆరోపణల లో స్పష్టత లేదని తెలియజేశారు. తమ దళిత యువతే తమను టార్గెట్ చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న మాటను భూతద్దంలో చూపిస్తూ, దానిని హేమావతి పెద్దదిగా మార్చి ఇదే ప్రెస్ క్లబ్లో మాట్లాడిన మాటలను వారు ఖండించారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఈఓగా బాపిరెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారిగా



ఆర్డీవో స్థాయికి తగని అధికారిని నియమించారు. గత ప్రభుత్వంలో లాగే నేడు కూడా అనాలోచిత నిర్ణయాలు తీసుకున్నారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఈఓగా ఆర్డీఓ బాపిరెడ్డిని నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెద్ద దేవాలయాల్లో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఒకటి. ఏడాదికి 150 కోట్ల రూపాయలు ఆదాయం వస్తోంది. రెవెన్యూ జాయింట్ కమిషనర్ స్థాయి కలిగిన అధికారులను ఇక్కడ ఈఓగా నియమించాలి. అయితే దేవదాయశాఖలో ఆ స్థాయి కలిగిన అధి కారుల కొరతఉంది. పలు దేవాలయాలకు రెవెన్యూ శాఖ నుంచి నియామకాలు జరుగుతున్నాయి. ఆర్డీవోపై స్థాయి అధికారులని ఇక్కడ ఈవోగా నియమించాలి. ఆర్డిఓ, డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారి, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్‌ను ఈవోగా నియమించాల్సి ఉంటుంది. అయితే ఆర్డీవో స్థాయి అధికారి అయిన బాపిరెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం ఈవోగా నియామకం చేసింది. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు పెద్దిరాజు. రామారావు. నాగేశ్వరరావు లాంటి డిప్యూటీ కలెక్టర్లను ఈవోలుగా నియామకం చేసింది. అయితే పరిపాలన ఏమాత్రం గాడిన పడలేదు. దేవదాయ శాఖకు చెందిన కొందరు అదనపు బాధ్యతలు నిర్వహించినా పూర్తి స్థాయిలో విధులు నిర్వహించ లేకపోయారు.

ప్రస్తుతం అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న చంద్ర శేఖర్ ఆజాద్ కొన్ని మార్పులు తీసుకొచ్చారు. పరిపాలనలో దూకుడు పెంచారు. అంతేగాకుండా ఆయన తీసుకున్న నిర్ణయాలు కొన్ని వివాదాస్పదంగా మారాయి. ఆలయానికి అత్యధిక ఆదాయం వస్తున్న రాహు కేతు పూజలపై ఆయన తీసుకున్న సంప్రదాయ వస్త్రధారణ తీవ్ర విమర్శలకు దారితీసింది. భక్తులు ఇబ్బందు లు పడుతున్నారు. ఇదే అదనుగా వ్యాపారులు భక్తులను దోపిడీ చేస్తున్నారు. గత ఐదేళ్లుగా మూలన పడిన మాస్టర్ ప్లాన్ అమలు చేయాలి. వివాదాల్లో ఉన్న దేవస్థానం ఆస్తులు. భూము లకు పరిష్కారం చూపాలి. అయితే ఈవోలుగా వస్తున్న అధికారులు వీటిపై దృష్టి పెట్టడం లేదు. కేవలం రాహుకేతు పూజల ఆదాయంపై మాత్రమే దృష్టి పెడుతున్నారనే ఆరోపణ ఉంది. ఆలయానికి వస్తున్న భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించే కనీస బాధ్యతను కూడా అధికారులు విస్మరిస్తున్నారు. నాయకులది కూడా అదే తీరు. ఆలయానికి వచ్చిన భక్తులు సంతృప్తితో తిరిగి వెళ్ళే విధంగా అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. దళారులు దర్శనాలను పూర్తిగా నివారించ లేకపోతున్నారు. సిఫారసు దర్శనాలులో పారదర్శకత లేదు. ప్రభుత్వం జూనియర్ ఐఏఎస్ అధికారిని నియామకం చేసి ఆలయ రూపు రేఖలు మారుస్తుం దని భక్తులు ఎంతో ఆశతో ఎదురు చూశారు. అయితే గత ప్రభుత్వంలాగే ఈ ప్రభుత్వ కూడా ఆర్డీఓను నియమించింది. ప్రకాశం జిల్లాకు చెందిన బాపిరెడ్డి నెల్లూరు జిల్లాలో ఎక్కువ కాలం పనిచేశారు. దేవస్థానం అధికారిగా బాపిరెడ్డి దేవస్థానం ప్రక్షాళన దిశగా పనిచేయాలని పలువురు కోరుతున్నారు.

## వైసీపీ నాయకుడికి మాజీ మంత్రి నివాళులు

**నగరి, మేజర్‌న్యూస్:** నగరి నియోజకవర్గం నింద్ర వైస్సార్సీపీ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి



మేరీ భర్త జయ రామ్ రెడ్డి భౌతిక కాయానికి మాజీ మంత్రి ఆర్‌కె.రోజా నివాళులర్పించారు. నింద్ర మండల కేంద్రం నింద్ర గ్రామానికి చెందిన వైస్సార్సీపీ సీనియర్ నాయకురాలు, వైస్సార్సీపీ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి మేరీ భర్త జయరామ్ రెడ్డి ఆకస్మికంగా గుండె పోటుతో మరణించ డంతో మంగళవారం మాజీ మంత్రి ఆర్కే రోజా జయరామ్ రెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి, అనంతరం మేరీని, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండలం ప్రజా ప్రతినిధులు, పార్టీ కన్వీనర్, వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ వినియోగంతో సరికొత్త సాహిత్యాలకు దోహదం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కంప్యూటర్స్ వినియోగంతో భాషా సాహిత్యాలు సరికొత్త కోణంలో వినియోగానికి దోహద పడతాయని తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య కొలకలూరి మధుజ్యోతి తెలిపారు. శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖ ఆధ్వర్యంలో మంగళవారం తెలుగు సాహితీ సమితి కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఆచార్య కొలకలూరి మధుజ్యోతి మాట్లాడుతూ కంప్యూటర్స్‌తో పిల్లలకి ఉండే అవకాశాలను తెలుపుతూ వాటిని పిల్లలు అందుకోవాల్సిన అవసరాన్ని తెలియజేశారు. సాహితీ సమితి సలహాదారు డా.వై.సుభాషిణి మాట్లాడుతూ తెలుగు పిల్లలు అన్ని రంగాల్లో ముందుండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని, ఈ కార్యక్రమాల ద్వారా పిల్లలలో కార్యదక్షత, ఆత్మ విశ్వాసం పెంపొందుతాయన్నారు. ఈ కార్యక్రమానికి జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయం రిజిస్టర్ ఆచార్య ఆర్ జె రమాశ్రీ ముఖ్య వక్తగా విచ్చేసి మాట్లాడారు. తెలుగుతో ఎన్‌ఎల్‌పి, ఎంపీ అనుసంధా నం అనే అంశంపై ఎల్ఎంపి ఒక నిధులాంటిదని చెప్పి దానిద్వారా చాలా అవకాశాలు ఉన్నాయన్నారు. తెలుగు, ఆంగ్లశాఖ విద్యార్థినిలు కలిసి పరిశోధనలు చేయడం ద్వారా మంచి ఫలితాలు పొందుతారని



చెప్పారు. యంత్రానువాదం ద్వారా కలిగే ప్రయోజనాలు, సమస్యల ను ఉదాహరణలతో చక్కగా వివరించారు. ఎన్‌ఎల్‌పిలోని భావవ్యక్తీ కరణ, విశ్లేషణ, సంశ్లేషణ వంటి అంశాల గురించి క్షుణ్ణంగా తెలిపా రు. ఈ కార్యక్రమంలో డా.డి.యువశ్రీ, డా.బి.లక్ష్మీప్రియ, ఆంగ్లశాఖ అధ్యాపకులు ఆచార్య హరిపద్మరాణి, ఆచార్య వై.యస్.శారద, ఆచార్య నిర్మల, ఆచార్య నీరజ, సాహితీసమితి అధ్యక్షులు ఎ.ప్రనూష, సాహితీ సమితి ఉపాధ్యక్షులు జి.వాణి, సాహితీ సమితి కార్యదర్శి బి.శిరీష, సాహితీ సమితి కోశాధికారి మోహిత, ఆంగ్లశాఖ, తెలుగుశాఖ విద్యార్థినిలు, పరిశోధక విద్యార్థినులు పాల్గొన్నారు.

## హథీరామ్ బావాజీ “బర్సీ” మహోత్సవాలు ప్రారంభం



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** 595వ హదీరాం బావాజీ బర్సీ మహోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సేవాలాల్ మహారాజ్ వారి జన్మస్థలం సేవగడ్ గుత్తి నుండి ప్రారంభమై, బంజారా తండాలన్నీ అఖండ జ్యోతితో పర్యటిస్తూ తిరుపతి గాంధీ రోడ్డులోని హథిరాంజీ మఠం దర్శించి మహా భోగ్ నిర్వహించారు. సప్తగిరులపై వెలసిన బాలాజీ మందిరం పక్కన ఉన్న హదీరాంజీ మఠంలో పూజలు నిర్వహిస్తారు. క్రీస్తు శకం 1529లో పాప వినాశనంలోని వేణుగోపాలస్వామి ఆలయం పక్కన జీవ సమాధి అయిన హదీరాం బావాజీ వారిని దర్శించుకుని భోగ బండారో కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాలకు సంబంధించిన బంజారా భక్తులు అలాగే స్వాములు అత్యంత భక్తి శ్రద్ధలతో పాల్గొని పూజలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో “గిరిజన నవ సమాజ్” వ్యవస్థాపక అధ్యక్షుడు శివ శంకర్ నాయక్, సునీల్ నాయక్, హనుమంతు నాయక్, శేఖర్ నాయక్ తదితర బంజారా ప్రజలు పాల్గొన్నారు.

## సజావుగా సామాజిక తనిఖీ ప్రజావేదిక

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదిక మంగళవారం సజావుగా సాగింది. ఉపాధి హామీ పిడి రవికుమార్ అధ్యక్షతన 1/4/2023 నుండి 31/3/2024 ఏడాదిలో ఉపాధిహామీ పథకం ద్వారా మండల వ్యాప్తంగా రూ.7.42కోట్లు రూపాయలతో పనులను చేపట్టారు. అం దులో రూ.12,900 రికవరీ చేశారు. మండల వ్యాప్తంగా ఉపాధి హామీ పనులు స జావుగా జరిగాయని అయితే ఇంకా ఎక్కువ మంది కూలీలు పనిలో చేరేవిధంగా సిబ్బందికి చూడాలని సూచించారు. మండలంలోని 24 గ్రామ పంచాయతీలలో జరిగిన ఉపాధి హామీ పనులపై గ్రామాల వారీగా సామాజిక తనిఖీ బృందం వివరించారు. ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో పీడీ రవికుమార్, డివైఓ ఉమా వాణి, ఏపీడీ సుబ్రహ్మణ్యం, ఏపీఓ గుణశేఖర్ డీవీవో రమణారెడ్డి, పిఓపిఆర్డి మహేశ్వరరావు, ఎస్ఆర్‌పీ మల్లికార్జున్, టెక్నికల్ అసిస్టెంట్, ఇంజనీర్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.




## సర్పంచ్‌లకు సమాచారం ఇవ్వలేదని ఆవేదన

### తీర్మానాలు లేకుండా పనులు మంజూరు చేస్తారా
### పోలీసుల భారీ బందోబస్తుతో సమావేశం
### మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దాం

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** గ్రామపంచాయతీలలో జరిగే సమావేశా లపై సర్పంచులకు సమాచారం ఇవ్వకుండానే నిర్వహిస్తు న్నారని జాండ్లవారిపల్లె సర్పంచ్ నాగిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళ వారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశం లో నాగిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన 4నెలల నుంచి గ్రామపంచాయతీలలో ఎలాంటి సమావేశాలు జరిగిన సర్పంచులకు, అధికారులు సమాచారం ఇవ్వడం లేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి మాట్లా డుతూ సర్పంచ్‌లకు సమాచారం ఇస్తామని హామీ ఇచ్చారు. జగనన్న లేఔట్లలో పట్టాలు ఇచ్చిన వారందరూ ఇళ్ల పనులను నెల రోజులలో





పూర్తి చేయాలని లేకపోతే ఇళ్లు రద్దవుతాయని హౌసింగ్ ఏఈ యోగానంద తెలిపారు. గ్రామా ల్లో ప్రజాప్రతినిధులు లబ్ధిదారుల తో మాట్లాడి నిలిచిపోయిన పను లను ప్రారంభించాలని కోరారు. ఎంపీపీ మాట్లాడుతూ గత ప్రభు త్వంలో పేదలకు మంజూరు చేసిన పెన్షన్లు తొలగించరాదని అన్నారు. పెన్షన్లు రద్దు అయితే పేదలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని హెచ్చరించారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. మండల సర్వసభ్య సమావేశాలకు హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకునేందుకు జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. జెడ్పీటీసీ రెడ్డిశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో సమావేశాలు నిర్వహించకుండా ఎక్కడబడితే అక్కడ నిర్వహించడం అధికారులకు తగదన్నారు. మోటు మల్లెల నగిరిలోని గ్రామ సచివాలయం సమావేశాలు నిర్వహించకుండా పెండ్లి కణం గుడి వద్ద ఉన్న రైతు సేవా కేంద్రంలో నిర్వహించడం సబబు కాదన్నారు. మండలంలో నవంబర్ 21న నాలుగు చెరువు లకు సాగునీటి ఎన్నికలు జరుగుతున్నట్లు ఇరిగేషన్ ఏఈ మునిచంద్ర తెలిపారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీలు విజయ శేఖర్, నూలు రెడ్డెప్ప, ఎంపీటీసీలు రమణమ్మ, సిరాజున్నిసా, కో ఆప్షన్ మెంబర్ ఖాదర్ బాషా, సర్పంచులు ప్రసాద్ నాయుడు, సుధారాణి, జీవలత, అన్సర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# జగన్ కుటుంబ సమస్య మాపై రుద్దడం సరికాదు

**- మంచి ప్రణాళికతో రాష్ట్రాన్ని పునఃని ర్మించుకోవాలి**

**- శ్రీవారిని దర్శించుకున్న మంత్రి అనగాని సత్యప్రసాద్**

**తిరుమల, మేజర్‌న్యూస్:** మంచి ప్రణాళిక, లక్ష్యంతో రాష్ట్రాని పునఃని ర్మించుకోవాలని సీఎం చంద్రబాబు సంకల్పించారన్నారు ఏపీ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్. మంగళవారం ఉదయం విఐపీ విరామ సమయంలో స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాధాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ తిరుపతి జిల్లా ఇంచార్జ్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటిసారి జిల్లాకు వచ్చానన్నారు. 130 రోజుల్లో 130 కార్యక్రమాలు చేపట్టారన్నారు. సీఎం చంద్రబాబు తిరు మలలో రాజకీయం మాట్లాడకూడదని జగన్ కుటుంబ సమస్య మా పై రుద్దడం కరెక్ట్ కాదని, అబద్ధాల పునాదుల్లోంచి పుట్టింది వైసీపీ అని, జగన్ కోసం షర్మిల పాదయాత్ర చేసిన సమ యంలో ఎలాంటి ఇబ్బంది లేదు కానీ, ఇప్పుడు కుటుంబ సమస్యలు వాస్తవమని, షర్మిల బహిర్గతం చేస్తే మాపై విమర్శలు చేయడం తగదన్నారు.



## అంధకారంలో నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రి

**- చీకటిలోనే వైద్యం అల్లాడుతున్న రోగులు, సిబ్బంది**

**- తమ సమస్యలు అధికారులకు పట్టవా అంటూ వాపోతున్న రోగులు..**



**నాయుడుపేటటౌన్, మేజర్‌న్యూస్:** పట్టణంలోని చుట్టుపక్క గ్రామాలకు నాయుడుపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఒక్కటే పెద్దదిక్కు. అలాంటి ఆసుపత్రికే రోగం వచ్చింది. మంగళవారం ఉదయం నుంచి నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యుత్ లేక అంధకారం నెలకొంది. ఉదయం నుంచి రాత్రి వరకు విద్యుత్ లేకపోడంతో రోగులు ఒకపక్క ఉక్క పోత మరోపక్క దోమల బెడదతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ విద్యుత్ సమస్య ఎప్పుడో ఒక్కసారి కాదు తరచూ ఉత్పన్నమవుతోంది. అసలే సరైన వైద్య సదుపాయాలు లేక సకాలంలో మెరుగైన వైద్యం అందక రోగులు ఇబ్బంది పడుతుంటే మరోపక్క విద్యుత్తు లేక ఇబ్బందులు పడ్డారు. అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వమే వార్నింగ్‌లు ఇస్తున్నా.. వైద్యాధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. ఆసుపత్రిలో కనీసం ఫ్యాన్లు కూడా తిరగని పరిస్థితి ఉంది. ఇక కరెంట్ ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు పోతుందో తెలియడం లేదంటున్నారు. దీంతో ఆసుపత్రికి వచ్చిన రోగులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఆసుపత్రిలో రోగులకు ఇబ్బందులు రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలంటున్నారు. మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## బాధ్యతలు స్వీకరించిన డిఆర్ఓ మోహన్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చిత్తూరు జిల్లాకు జిల్లా రెవెన్యూ అధికారిగా కేటాయించబడిన కె. మోహన్ కుమార్ మంగళవారం మధ్యాహ్నాం జిల్లా సచివాలయంలోని డి ఆర్ ఓ ఛాంబర్ నందు పదవీ భాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ను జిల్లా సచివాలయం లోని కలెక్టర్ ఛాంబర్ నందు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. పదవీ స్వీకరణ అనంతరం పదవీ బాధ్యతలు స్వీకరణ సందర్భంగా కాణిపాకం దేవస్థానం వేద పండితులు వేద ఆశీర్వాదం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఏ ఓ కులశేఖర్, వివిధ సెక్షన్ ల సూపరింటెండెంట్ లు, సిబ్బంది డి ఆర్ ఓ ను మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు.



## ఖో ఖో పోటీల విజేతలకు ఎంపీ దగ్గుమళ్ళ రూ.లక్ష ఆర్థిక నజరానా

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర స్థాయి 43 సబ్ జూనియర్స్ ఖో ఖో పోటీల్లో విజేతలకు చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాద్ రావు లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించి తన ఉదారతను చాటుకున్నారు. చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజవర్గం కాణిపాకం అగరంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి 43వ సబ్ జూనియర్ ఖో ఖో పోటీలు జరిగాయి. ఈ పోటీలు ముగింపు వేడుకలకు చిత్తూరు ఎంపీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంట్ సభ్యులు ఖో ఖో పోటీల్లో విజేతలకు తనవంతుగా ఆర్థిక పరంగా



చేయూతనిస్తానని హామీ ఇచ్చారు. ఈ హామీ మేరకు బాలుర విభాగంలో ప్రథమ స్థానం నిలిచిన ప్రకాశం జిల్లా జట్టుకు రూ15000, ద్వితీయ స్థానంలో నిలిచిన కృష్ణా జిల్లా జట్టుకు రూ7500, బాలికల విభాగంలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్న తూర్పుగోదావరి జిల్లా జట్టుకు రూ15000, రెండో స్థానంలో నిలిచిన శ్రీకాకుళం జిల్లా జట్టుకు రూ7500, అలాగే బాలుర విభాగంలో మూడో స్థానంలో నిలిచిన విజయనగరం విశాఖపట్నం జిల్లాల చెందిన జట్టులకు 5000 రూపాయలు చొప్పున, బాలకలవిభాగంలో మూడో స్థానంలో నిలిచిన ప్రకాశం, నెల్లూరు జిల్లా జట్టులకు 5000 రూపాయలు చొప్పున ,ఖో ఖో క్రీడాకారుల శిక్షణ కోసం మరో 40 వేల రూపాయలు అందజేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. విజేతల ఆర్థిక నజరానా కు సంబంధించి నగదును , మంగళవారం చిత్తూరు ఎంపీ కార్యాలయంలో చిత్తూరు జిల్లా , డి ఎస్ డి ఓ బాలాజీ, కోచ్ రాజేష్ లకు ఎంపీ నగదు ను అందజేశారు. ఈ ప్రోత్సాహ నగదును తన రాదే కన్స్ట్రక్షన్స్ ద్వారా అందిస్తున్నానని, అలాగే క్రీడలకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కాజుర్ శీన, సీనియర్ క్రీడాకారులు ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వన్య ప్రాణులను వేటాడితే కఠిన చర్యలు

**- వన్యప్రాణుల సంరక్షణకు**

**ట్రోల్ ఫ్రీ నెంబర్ 18004255909**

కార్వేటినగరం, మేజర్‌న్యూస్: స్థానిక గ్రామ పంచాయతీ సచివాలయంలో అటవీ శాఖాధికారులతో మంగళవారం సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జనసేన ఇంచార్జి యుగంధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ వన్యప్రాణులను వేటాడటం, చంపడం, అక్రమ రవాణా చేయడం వంటి చర్యలకు పాల్పడితే కఠినమైన శిక్షలు ఉంటాయని తెలియజేసారు. అడవులను సంరక్షించడం, వన్యప్రాణులను కాపాడటం మనందరి బాధ్యతని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పినట్లు మనది వసుధైక కుటుంబం, భూమ్మీద మనతో పాటు సహజీవనం చేస్తున్న జంతువులు, చెట్లు చేమలు, పశు పక్షాదుల పట్ల కరుణ చూపాలని, వాటికి మనలాగే బతికే హక్కు ఉందని యుగంధర్ అన్నారు. వన్య ప్రాణుల వేట, అక్రమ రవాణా సమాచారం ఉంటే యాంటీ పోచింగ్ సెల్‌కు తెలిపేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశారని తెలిపారు. యుగంధర్ మాట్లాడుతూ "వన్య ప్రాణుల సంరక్షణ చట్టం 1972 ప్రకారం వన్య ప్రాణులను వేటాడటం, చంపడం, అక్రమ రవాణా చేయడం నిషేదం. ఎవరైనా వన్యప్రాణులను వేటాడటం, అటవీ సంపదన నాశనం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఇది మంచి ప్రభుత్వం, బాధ్యతగల ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



నాయకత్వంలో రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం మంచి ప్రభుత్వంతోపాటు బాధ్యత గల ప్రభుత్వమని తెలియజేసారు. ముఖ్యంగా అటవీశాఖ అధికారులు విధులకు కట్టుబడి ఉన్నారు. చిత్తూరు జిల్లా కౌండిన్య అభయారణ్యంలో ఇటీవల చిరుత పులిని చంపిన నిందితులను మూడు రోజుల్లో పట్టుకొని రిమాండ్ కు తరలించారు. అలాగే పల్నాడు జిల్లాలో అరుదైన జంతువును చంపిన నిందితులను రోజుల వ్యవధిలో అదుపులోకి తీసుకున్నారు. మీ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎవరైనా వన్యప్రాణులను వేటాడినా, చంపినా, అక్రమ రవాణాకు పాల్పడినా అటవీశాఖ అధికారుల దృష్టికి తీసుకురండని తెలిపారు. 18004255909 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించండి. అలాగే అటవీ సంపదను నాశనం చేసినా, అక్రమ మైనింగ్ కు పాల్పడిన అటవీ శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాల"న్నారు. ఈ కార్యక్రమంలో కార్వేటినగరం క్షేత్ర అటవీ శాఖ డీఆర్వో కరణ్ సింగ్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కుమార్, అరుణా దేవి, గంగులయ్య, సచివాలయ వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## నా వివాహం తిరుమలలో జరగటం నా అదృష్టం

**- శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ మంత్రి కొండ సురేఖ**

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని తెలంగాణ దేవదాయశాఖ మంత్రి కొండ సురేఖ దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సమేతంగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా... ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాధాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ మనవడి పుటెంట్రుకలు శ్రీవారికి సమర్పించడం జరిగిందన్నారు. నా వివాహం సైతం తిరుమలలో జరగటం నా అదృష్టం అని ప్రజలకు ఇచ్చిన హామీ నెరవేర్చే విధంగా ఆ భగవంతుడు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఇవ్వాలని ప్రార్థించానన్నారు.



# ఉల్లాస్ ప్రోగ్రాంను విజయవంతం చేయండి

## - జడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఉల్లాస్ ప్రోగ్రాంను విజయవంతం చేయవలసిందిగా జడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. నవంబరు 2వ తేది నుండి అమలు చేయబడు "సమాజంలో అందరికి జీవితకాల అభ్యసన అవగాహన" కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించుటలో భాగంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు ఎం.పి.డి.ఓ.లు సెర్ప్ ఎ.పి.ఎంలకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జెడ్పి సిఈఓ రవికుమార్ నాయుడు పేర్కొన్నారు. మంగళవారం డిఆర్డిఏ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ఉల్లాస్ ప్రోగ్రామ్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పి సిఈఓ పాటు వయోజన విద్య ఏడి నాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీ సిఈఓ మాట్లాడుతూ ఉల్లాస్ ప్రోగ్రాం యొక్క ప్రధాన ఐదు రకాల లక్ష్యాలలో భాగంగా క్రిటికల్ లైఫ్ స్కిల్ అంశం కింద ఎస్.హెచ్.జి గ్రూపు సభ్యులు, పాఠశాల, అంగన్వాడి కుక్‌లు, ఆయాలు, సహాయకులు, వాచ్ మెన్ వగైరా వర్గాల నందు గుర్తించిన చదువురాని నిరక్ష్యరాస్యులకు ఆర్థిక డిజిటల్ క్రియాత్మక ఆక్ష్యరాస్యత పై ఆవగాహన కల్పించుటకు మూడు సంవత్సరాల కాలం పాటు ఉల్లాస్ అక్ష్యరాస్యత కార్యక్రమము అమలు పరుచుటకు విధివిధానలు రూపొందించి క్రొత్త ఆక్షరాస్యత పథకాన్ని భారత ప్రభుత్వము మంజూరు చేసిందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమాన్ని వయోజన విద్యాశాఖ, డిఆర్‌డిఎ సమన్వయంతో జిల్లా కలెక్టరు ఆధ్యక్షులుగా ఉల్లాస్ జిల్లా కమిటీ ద్వారా 2024-25 సంలో 6 నెలల పాటు అక్షరాస్యత తరగతులను గుర్తించిన వలంటీర్ టీచర్లు, క్లష్టర్ కో ఆర్థినేటర్ల భాగస్వామ్యంతో నిర్వహించి జిల్లాకు కేటాయించిన 9,078 మంది నిరక్ష్యరాసులకు ఆర్థిక, డిజిటల్, క్రియాత్మక అక్షరాస్యత కార్యక్రమాలు నిర్వహించి 100 శాతం అక్షరాస్యత సాధనకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణలో భాగంగా శిక్షణకు హాజరైన ఎంపిడిఓలు ఎపిఎంలకు మోడల్ విజన్‌పై బోధన తరగతులు నిర్వహించబడినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిడి రవి, ఎపిఎం జ్యోతి, వయోజన విద్యా శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.








# అభివృద్ధికి అందరూ సహకరించాలి : ఎమ్మెల్యే నెలవల

**నాయుడుపేటటౌన్, మేజర్ న్యూస్:** నాయుడుపేట పట్టణ మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి పార్టీలకు అతీతంగా అభివృద్ధి పదంలో నడిపిస్తానని సూళ్లూరుపేట శాసనసభ్యులు డాక్టర్ నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. మంగళవారం నాయుడుపేట పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో చైర్ పర్సన్ కటకం దీపిక అధ్యక్షతన సాధారణ సమావేశంలో డాక్టర్ ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఫజ్జాలుల్లా మాట్లాడుతూ నాయుడుపేట మున్సిపాలిటీ అభివృద్ధికి మీయొక్క సహకారాలు కావాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ శ్రీ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎన్నో అవకతవకలు జరిగాయని అవన్నీ లేకుండా పక్కనపెట్టి సులూరుపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు పార్టీలకు అతీతంగా పనిచేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. అలాగే ఇక్కడ ఉన్న చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా నా దృష్టికి తీసుకుని వస్తే సమస్యలను పరిష్క రించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అంతేకాకుండా నాయుడుపేట అభివృద్ధి జరగాలంటే అందరూ కలిసికట్టుగా నాతో అడుగులు వేసి సహకరించాలని సహకరిస్తేనే అభివృద్ధి చేయగలుగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థలో ఘనంగా ఆయుధపూజ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థలో మంగళవారం సాయంత్రం జరిగింది. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ ఎన్.మౌర్య పాల్గొని అమ్మవారికి, నగరపాలక సంస్థ వాహనాలకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరపాలక సంస్థలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అందరూ వాహనాలను జాగ్రత్తగా నడపాలని, అందరూ ఆయురారోగ్యాలు కలిగి ఉండాలని అన్నారు. ఈ ఆయుధపూజ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్లు సేతుమాధవ్, రవి, మేనేజర్ హసీమ్, డి.ఈ.లు, తదితరులు ఉన్నారు.



# జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్మన్, మహిళా కమిషన్ చైర్మన్‌ను కలిసిన ఎంపీ గురుమూర్తి

**తిరుపతి, మేజర్ న్యూస్:** ప్రభుత్వ మార్పు తర్వాత ఆంధ్రప్రదేశ్లో మహిళలపై అఘాయిత్యాలు పెరుగుతున్నాయని, శాంతిభద్రతలు క్షీణించాయని మహిళల రక్షణ కోసం జాతీయ మహిళా కమిషన్ జోక్యం అవసరమని తిరుపతి ఎంపీ గురుమూర్తి, అరకు ఎంపీ గుమ్మా తనూజా రాణి, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి నేడు ఢిల్లీ లోని జాతీయ మానవ హక్కుల కమిషన్ చెర్మన్, మహిళా కమిషన్ చైర్మన్ ను కలిశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి, అత్యాచారం, హత్యల కారణంగా విషాదకర రీతిలో మహిళలు ప్రాణాలు కోల్పోయిన కేసులు 77 నమోదయ్యాయని, ఈ పరిస్థితి రాష్ట్రంలోని మహిళల భద్రతను తీవ్రంగా ప్రభావితం చేసిందని చాలా మంది పగటిపూట కూడా తిరిగేందుకు భయపడుతున్నారని వారికీ వివరించారు. ఆందోళనకరంగా ఇలాంటి ఘోరమైన సంఘటనలు జరిగినప్పటికీ, ఈ నేరాలను పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో వ్యవహరించడం లేదని చైర్మన్ కి తెలియజేసారు. ముఖ్యమంత్రి, హోం మంత్రితో సహా ప్రభుత్వంలోని ముఖ్య నాయకులు ఇసుక, మద్యం అక్రమ దోపిడీ వ్యాపారం, ప్రతిపక్షాలను అణచివేయడం వంటి ఇతర కార్యకలాపాలలో నిమగ్నమై ఉన్నారని, ఈ నిర్లక్ష్య ధోరణితో రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించడం తోపాటు మహిళల భద్రతకు తీవ్ర ముప్పు ఏర్పడిందని వారి దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాకుండా, మహిళలకు మెరుగైన రక్షణను



అందించడానికి, సత్వర న్యాయం అందించడానికి ప్రత్యేకంగా రూపొందించిన దిశా చట్టాన్ని నిర్వీర్యం చేసి దిశా అమలులో కీలకమైన విభాగాలైన దిశా పోలీస్ స్టేషన్లు, దిశ చొరవతో సంబంధం ఉన్న పబ్లిక్ ప్రాసిక్యూటర్లు తీసివేయబడ్డాయని వివరించారు అలాగే మహిళలకు ఎంతో ఉపయుక్తంగా ఉన్నటువంటి దిశా యాప్ ని కూడా రద్దు చేసారని ఇరువురికీ వివరించారు. మహిళలకు కట్టుదిట్టమైన రక్షణ చర్యలను అమలు చేయడానికి, దిశా కార్యక్రమాలను పునరుద్ధరించడానికి, రాష్ట్రంలోని మహిళల విశ్వాసాన్ని పునరుద్ధరించడానికి చురుకుగా పని చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆదేశించాలని తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిషన్, జాతీయ మహిళా కమిషన్ ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున కోరామని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి తెలియజేసారు.

# ఖో ఖో పోటీల విజేతలకు ఎంపీ దగ్గుమళ్ళ రూ.లక్ష ఆర్థిక నజరానా

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర స్థాయి 43 సబ్ జూనియర్స్ ఖో ఖో పోటీల్లో విజేతలకు చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాద్ రావు లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించి తన ఉదారతను చాటుకున్నారు. చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజవర్గం కాణిపాకం అగరంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి 43వ సబ్ జూనియర్ ఖో ఖో పోటీలు జరిగాయి. ఈ పోటీలు ముగింపు వేడుకలకు చిత్తూరు ఎంపీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంట్ సభ్యులు ఖో ఖో పోటీల్లో విజేతలకు తనవంతుగా ఆర్థిక పరంగా చేయూతనిస్తానని హామీ ఇచ్చారు. ఈ హామీ మేరకు బాలుర విభాగంలో ప్రథమ స్థానం నిలిచిన ప్రకాశం జిల్లా జట్టుకు రూ15000, ద్వితీయ స్థానంలో నిలిచిన కృష్ణా జిల్లా జట్టుకు రూ7500, బాలికల విభాగంలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్న తూర్పుగోదావరి జిల్లా జట్టుకు రూ15000, రెండో స్థానంలో నిలిచిన శ్రీకాకుళం జిల్లా జట్టుకు రూ7500, అలాగే బాలుర విభాగంలో మూడో స్థానంలో నిలిచిన విజయనగరం విశాఖపట్నం జిల్లాల చెందిన జట్టులకు 5000 రూపాయలు చొప్పున, బాలకలవిభాగంలో మూడో స్థానంలో నిలిచిన ప్రకాశం, నెల్లూరు జిల్లా జట్టులకు 5000 రూపాయలు చొప్పున ,ఖో ఖో క్రీడాకారుల శిక్షణ కోసం మరో 40 వేల రూపాయలు అందజేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. విజేతల ఆర్థిక నజరానా కు సంబంధించి నగదును , మంగళవారం చిత్తూరు ఎంపీ కార్యాలయంలో చిత్తూరు జిల్లా , డి ఎస్ డి ఓ బాలాజీ, కోచ్ రాజేష్ లకు ఎంపీ నగదు ను అందజేశారు. ఈ ప్రోత్సాహ నగదును తన రాదే కన్స్ట్రక్షన్స్ ద్వారా అందిస్తున్నానని, అలాగే క్రీడలకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కాజుర్ శీన, సీనియర్ క్రీడాకారులు ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్రమంత్రిని కలసిన లక్ష్మిపతి రాజు

**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** మండల తెలుగుదేశం నాయకులు మాదిరాజు లక్ష్మిపతిరాజు మంగళవారం కేంద్రపౌర విమాన యాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా మంత్రి జిల్లాలో పార్టీ సభ్యత్వము,అభివృద్ధి పనులపై ఆరాతీశారు. అలాగే సామాన్యుడు కూడా విమానయానం చేయడానికి అవకాశాలు కల్పిస్తామన్నారు. తర్వాత లక్ష్మిపతి రాజు మంత్రి రామ్మోహన్ నాయుడు ను దుశ్శాలువతో సన్మానించి, జ్ఞాపికను బహుకరించారు.



# లలితా సహస్ర నామ పారాయణం



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలం లోని పుదిపట్లలో వెలసిఉన్న స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో మదనపల్లికి చెందిన వాసవి క్లబ్ సభ్యులు ధన త్రయోదశి కారణంగా వైష్ణవి దేవి సన్నిధిలో సౌందర్య లహరి లలితా సహస్రనామం పారాయణం చేసి అమ్మవారికి వడిబియ్యం సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి వాసవి వనితా క్లబ్ సభ్యులు,ఆలయ ధర్మకర్త వినోద్ రెడ్డి పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రత పౌర బాధ్యత



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రజా ప్రదేశాల పరిశుభ్రత ప్రతి పౌరుడు బాధ్యత అనే నినాదంతో శ్రీపద్మావతి మహిళా విశ్వ విద్యాలయం ఎన్ఎస్ఎస్ బ్యూరో ఆధ్వర్యం లో మంగళవారం అన్నమయ్య సర్కిల్‌లోని రైతు బజార్‌లో శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు దీపావళి పండుగ సందర్భంగా శుభ్రతను ప్రోత్సహించడం, ప్రజలను ప్రజా ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచడంలో భాగస్వామ్యం చేయించడం కార్యక్రమం ప్రధాన లక్ష్యాలు అని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వి.భార్గవి రెడ్డి, డాక్టర్ వై సుజాత, పరిరక్షణలో వాలంటీర్లు పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం మార్కెట్ ప్రాంతం శుభ్రతతో మెరుగుపడడమే కాకుండా శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు.

## రైతుల సమస్యలు తీర్చడానికే 'పొలం పిలుస్తోంది'



**కుప్పం, మేజర్‌న్యూస్:** రైతుల సమస్యలు తీర్చడానికి కూటమి ప్రభు త్వం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని చేపడుతుందని టీడీపీ కుప్పం మున్సిపల్ అధ్యక్షులు రాజ్ కుమార్, జనసేన ఇంచార్జి నరేష్‌లు అన్నారు. అగ్రికల్చర్, హార్టికల్చర్, సిరి కల్చర్, పశు సంవర్తక శాఖ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మంగళవారం శీగలపల్లి గ్రామంలో జి. క్రిష్ణమూర్తి పొలాన్ని పర్యటించారు. అన్ని శాఖలు వారు వాళ్ళ స్కీమ్ ల గురించి మాట్లాడారు, ప్రకృతి వ్యవసాయం గురించి మాట్లాడుతూ కషయాలు, ద్రావణలు, పిఎండిఎస్, ఎన్‌పిఎం షాప్ గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిదులు గా టీడీపీ కుప్పం మున్సిపల్ అధ్యక్షులు రాజ్ కుమార్, జనసేన ఇంచార్జి నరేష్ లు పాల్గొన్నారు.రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం అందరు చేస్తే మన ఆరోగ్యం, భూమి ఆరోగ్యం బాగుంటుంది, ఈ విషియాన్ని పెద్దలకు తెలియజేసారు.మన కుప్పం ప్రాంతం లో పెద్ద ఎత్తున చేసే విధంగా చేయాలి అని చెప్పారు.ఈ కార్యక్రమంలో టిడిపి కుప్పం మిన్సిపల్ అధ్యక్షులు యస్. రాజకుమార్, జనసేన ఇంచార్జ్ నరేష్, అగ్రికల్చర్ ఆఫీసర్ అమృతవల్లి మేడం, హార్టికల్చర్ ఆఫీసర్ ప్రియా మేడం, సిరి కల్చర్ ఏడి సార్ , పశు సంవర్తక శాఖ , విఏఎలు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు, ప్రజా ప్రతినిధులు.

## భక్తులకు టీటీడీ ఈఓ దీపావళి శుభాకాంక్షలు

**తిరుమల, మేజర్‌న్యూస్:** ఈనెల 31వ తేదిన దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని టీటీడీ ఈఓ జె.శ్యామలరావు ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులకు శుభాకాంక్షలు తెలియ జేశారు. కలియుగ ప్రత్యక్ష దైవమని శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ఈ దీపావళి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. చెడుపై సాధించిన విజయానికి గుర్తుగా దీపావళి పర్వదినాన్ని జరుపుకుంటారని తెలిపారు. అందరూ ధర్మమార్గంలో నడవడం ద్వారా శ్రీవారి కృపకు పాత్రులు కావాలని టీటీడీ ఈవో కోరారు.

## ఉపాధ్యాయుల ప్రమోషన్స్ షెడ్యూల్ విడుదలపై హర్షం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని మున్సిపల్ పాఠశాలలలో ఉపాధ్యాయుల ప్రమోషన్ షెడ్యూల్ విడుదలపై యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బండి మధుసూదన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మున్సిపల్ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న హెడ్మాస్టర్ పోస్టులు, స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ప్రమోషన్స్ ద్వారా భర్తీ చేయడానికి రాష్ట్ర విద్యాశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రమోషన్ల కోసం యుటిఎఫ్ శాఖ దశలవారీగా పోరాటాలతో ఆ ప్రకారం గా యుటిఎఫ్ బాధ్యులు, ఉపాధ్యాయులు చేసిన పోరాటాల ఫలితంగా రాష్ట్ర విద్యాశాఖ మున్సిపల్ పాఠశాలల ప్రమోషన్ షెడ్యూలు విడుదల చేసిందన్నారం ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి విద్యాశాఖ డైరెక్టర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ మేనేజ్మెంట్ లోని సీనియర్ ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారి పోస్టులు, మున్సిపల్ కార్పొరేషన్ లోని సీనియర్ ప్రధాన ఉపాధ్యాయులకు డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పోస్టులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## హిందూ ముసుగులో అన్యమతస్తులు

**- అడ్డుకున్న హిందూ సంఘాలు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముందు త్రైత సిద్ధాంత వారు స్టాల్ నిర్వహిస్తూ హిందూ వ్యతిరేక పుస్తకాలు అమ్మడం జరుగుతున్నది వాళ్ళ దుకాణంలో రావణుడుని దేవుడు అంటూ కీర్తిస్తూ రామాయణ తదితర సనాతన గ్రంధాలూ వక్రీకరించి వాళ్ళు ప్రచారం చేస్తూ ఉండగా వారిని హిందూ సంఘాలు ప్రశ్నించగా వారికీ వ్యతిరేక సమాధానాలు ఇవ్వగా హిందూ సంఘాలు త్రైత సిద్ధాంత బుక్స్ స్టాల్ వారిని పోలీస్ స్టేషన్ కి పిలుచుకుని వెళ్లి సిఐతో చర్చించి విషయం తెలియజేయడం జరిగింది. పిల్లలు ఇలాంటి పుస్తకాలు చదివి రావణుడిని ఆదర్శనంగా తీసుకుంటే వాతావరణం చెడిపోతుంది అని హిందూ సంఘాలు గట్టిగా త్రైత సిద్ధాంత వారిని ప్రతిఘటించారు. ఇకపై ఎప్పుడు శ్రీకాళహస్తి పట్టణం లో ఎక్కడ కూడా స్టాల్ నిర్వహించకూడదు అని,మరి ముఖ్యంగా స్కూల్స్ దగ్గర ఇలాంటి స్టాల్స్ నిర్వహించకూడదు అని ఇక పై పునరావృతం అయితే కచ్చితంగా కేసు నమోదు చేస్తాం అని తీవ్రంగా హెచ్చరించడం అయినది. సిఐ స్పందనతో హిందూ సంఘాలు హర్షిస్తూ జై శ్రీ రామ్ జై శ్రీ రామ్ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బజరంగ్ దళ్ కార్యకర్తలు మాట్లాడుతూ సనాతన ధర్మంపై ఎలాంటి దాడి జరిగిన అడ్డుకుంటాము అని బహిరంగంగా తెలియ చేశారు.

## మహిళలుపై జరుగుతున్న అత్యాచారాలు. హత్యలు నివారించండి

**- ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షురాలు జి.భారతి**

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: భారత దేశంలో మహిళలు మానప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని. అత్యాచారాలు హత్యలు రోజురోజుకు పెరుగుతున్నాయే తప్ప తగ్గడం లేదని ఐఎఫ్టియు తిరుపతి జిల్లా అధ్యక్షురాలు జి.భారతి అన్నారు. ఐఎఫ్టియు జాతీయ కమిటీ పిలుపు మేరకు మంగళవారం శ్రీకాళహస్తి ఐసి డిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జి.భారతి మాట్లాడుతూ.. పశ్చిమబెంగాల్. కేరళ. ఉత్తర ప్రదేశ్ లో మహిళలుపై అత్యాచారాలు జరిగిన తీరు తీవ్ర



ఆందోళనను కలిగిస్తున్నాయని అన్నారు. అర్ధరాత్రి మహిళ ఒంటరిగా తిరిగి ఇంటికి చేరినప్పుడే దేశానికి స్వాతంత్రం వచ్చినట్లుగా భావించాలని జాతిపిత మహాత్మ గాంధీ అభిప్రాయపడ్డారన్నారు. కానీ నేడు పట్టపగలైన మహిళలపై జరుగుతున్న దారుణ హత్యలు, అత్యాచారాలు మహిళలకు కొరవడిన రక్షణను కళ్ళ ముందు కనిపిస్తున్నాయన్నారు. దీనికి తోడు పని ప్రదేశాలలో లైంగిక వేధింపులు, లైంగిక దాడులు కూడా పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. వంటింటికే మహిళలు పరిమితం కారాదని దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని, ఆర్థికంగా తమ కాళ్ళపై తాము నిలబడే పరిస్థితి రావాలని మేధావులు, ప్రజాస్వామిక వాదులు ఆశిస్తున్నారని చెప్పారు. కానీ మహిళలు పనిచేసే చోట కూడా రక్షణ లేకుండా పోయిందని పశ్చిమ బెంగాల్లో ఓ వైద్యురాలు పై జరిగిన దారుణ హత్యాచారం నిదర్శనమని ఈ సంఘటన యావత్ భారతదేశాన్ని కుదిపేసిందన్నారు. దేశంలో సగభాగంగా ఉన్న మహిళలకు నేడు రక్షణ కల్పించడంలో పాలకులు ఘోరంగా విఫలమయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షురాలు భారతి, శ్రీకాళహస్తి ప్రాజెక్ట్ అధ్యక్ష. కార్యదర్శులు స్వర్ణ. శోభ. కల్పన. అంగన్వాడి నాయకులు శాంత కుమారి. మణి శ్రీ. సురేఖ. స్వరాజ్ లక్ష్మి, మోహన్ రాణి. తనూజ. జహీరా. పార్వతి. మణెమ్మ. సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘానికి కోటి రూపాయల ఆదాయం

**- కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ అలీమ్ బాషా**

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పుంగునూరు పురపాలక సంఘ కౌన్సిల్ సమావేశము చైర్మన్ అలీమ్ అధ్యక్షతన మంగళవారం జరిగింది ఆయ న మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోనివివిధ రకాల పనుల ద్వారా మున్సిపాలిటీకి కోటి రూపాయలు ఆదాయం వచ్చిందని ప్రాపర్టీ టాక్స్ ,వాటర్ టాక్స్ వివిధ రకాల పనుల ద్వారా మన మున్సిపల్ అధికా రులు కోటి రూపాయలు వరకు వసూలు చేశారు పుంగునూరు అభి వృద్ధి చెందాలంటే ఇంకా ఎవరైనా ఇంటి పనులు గాని వాటర్ కనెక్షన్ ట్యాక్స్ గాని కట్టవలసి ఉంటే వెంటనే కట్టి సహకరించాలన్నారు నక్క బండ గుర్చి మీడియాలో రావడం జరిగింది నక్కబండలను పరిశు భ్రంగా ఉంచడానికి కార్మికుల కొరత ఉంది కమిషనర్ తో చర్చించి త్వరితగతిన సమస్యను పరిష్కరిస్తాం . ఈ సమావేశంలో కౌన్సిల్ సభ్యులుమాట్లాడుతూ వీధి కుక్కలు ఎక్కువయ్యాయి అన్నారు . అక్రమ లేఔట్లకు మున్సిపల్ బోర్డులు పెట్టాలని పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచాలన్నారు కమిషనర్ బదిలీస్తూ సమస్యల పరిష్కారానికిచర్యలు



తీసుకుంటామన్నారు ఈ కౌన్సిల్ సమావేశంలో మూడు పనులకు టెండర్లు పిలిచామన్నారు వాటిని కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు ఈ కార్యక్రమంలో కమిషనర్ మధుసూదన్ రెడ్డి వైస్ చైర్మన్ కొండవీటి నాగేంద్ర సి ఆర్ లలిత కౌన్సిలర్ సభ్యులు కోఆప్షన్ సభ్యులు మున్సిపల్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## నర్సింగ్ విద్యార్థులకు సిపిఆర్ శిక్షణపై వర్క్‌షాప్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యా లయం నర్సింగ్ కళాశాల చంద్రగిరిలోని మోడల్ రూరల్ హెల్త్ రీసెర్చ్ యూనిట్ సమితి ఆధ్వర్యంలో నర్సింగ్ విద్యార్థులకు రెండు రోజులు తలపెట్టిన సిపిఆర్ పై శిక్షణ వర్క్ షాప్ మంగళవారం ఘనంగా ప్రా రంభించారు. ఈ వర్క్‌షాప్‌లో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్స్, బి.ఎస్.సి నర్సింగ్ విద్యార్థినులకు ముఖ్యమైన సీపీఆర్ సాంకే తికతలలో శిక్షణను ఇచ్చారు. ఈ కార్యక్రమనికి నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. బి.గంగా భవాని, శ్రీవేంకటేశ్వర వైద్య కళాశాల కమ్యూ నిటీ మెడిసిన్ విభాగాధిపతి, వైస్ ప్రిన్సిపాల్ డా.సునీత హైదరాబాద్ ఐసిఎంఆర్-నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ లోని క్లినికల్ ఎపిడెమియాలజీ డివిజన్ విభాగాధిపతి సైంటిస్ట్ 'జి' అయిన డా. జె. జె.బాబు గెడ్డం ఆర్గనైజర్స్ కమిటీ సభ్యులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.హెచ్.ఆర్.యు.శాస్త్రవేత్తలు డా. యు.వి. ప్రసాద్, డా. జి. వెన్నెల సాహితి, స్విమ్స్ కమ్యూనిటీ మెడిసిన్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా.వి. చంద్రశేఖర్, స్విమ్స్ ఫిజియోథెరపీ



కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ఎం.సురేష్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం వర్క్ షాప్ లో పాల్గొన్న వారికి సిపిఆర్‌పై సవివరంగా బోధన, ప్రాక్టికల్ సెషన్లు ద్వారా సమగ్ర శిక్షణ ఇచ్చారు.

## వృద్ధులు., వికలాంగులకు చలికోట్లు పంపిణీ

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం సమాచారం సొసైటీ సభ్యుడు అర్షన్ జన్మదిన సందర్భంగా మంగళవారం కుప్పం పట్టణంలో రోడ్డు పక్కన ఉంటున్న వృద్ధులకు, వికలాంగులకు చలికోట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు మాట్లాడుతూ... ప్రస్తుతం పట్టణంలో చలి తీవ్రత అధికంగా ఉందని ఈ సందర్భంగా వృద్ధులకు, వికలాంగు లకు చలికోట్లు పంపిణీ చేశామన్నారు. రానున్న రోజుల్లో మరి కొంతమందికి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. సమాజ సేవలో ప్రధానమైనది మానవసేవని తోటి మనిషికి సేవ



చేయడంలో కలిగే ఆనందం ఎనలేనిదని అన్నారు. పేదలకు సేవ చేయడం, సహకరించడంలో కలిగే సంతృప్తి కంటే గొప్పది ఏదీ లేదని అన్నారు. ఆ దిశగానే ప్రతి ఏటా శీతాకాలంలో వృద్ధులకు దుప్పట్లు, చలి దుస్తులను పంపిణీ చేస్తున్నామని అన్నారు. కుప్పం సమాచారం సొసైటీ సభ్యుల అధ్వర్యం లో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేస్తూ సమాజానికి తమకు తోచిన సహాయం చేసా మని సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గని, సురేష్, ఖలీం, ఫైరోజ్, లాలు, సోము తదితరులు పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్డు నిర్మాణం పనులు తనిఖీ



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని మడిబాక పంచాయతీ ఆది ఆంధ్ర వాడాలో జరుగుతున్న సిమెంట్ రోడ్డు నిర్మాణం పనులు మంగళవారం డ్వామా పథక సంచాలకులు తనిఖీ చేసి పనిలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తున్నారా లేదా అని క్షుణంగా పరిశీలించి,సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం డ్వామా పథక సంచాలకులు-సి.వి శ్రీనివాస్ ప్రసాద్ మాట్లాడుతూ మండలంలో శాంక్షన్ అయిన 2 కోట్ల సిమెంట్ రోడ్డు. సిమెంట్ డ్రైన్ పనులను త్వరితఘతీన పూర్తి చేసి స్వర్ణ గ్రామ పంచాయతీలుగా రూపాంతరం చెందాలని పథక సంచాలకుల వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో అధనపు కార్యక్రమాధికారి డి. చంద్ర శేఖర్ రాజు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ వినోద్ కుమార్. మల్లిఖార్జున నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 9వ జాతీయ ఆయుర్వేద వారోత్సవాలు



**చిల్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని మోమిడి గ్రామంలో 9వ జాతీయ ఆయుర్వేద వారోత్సవాలను, మోమిడి గ్రామంలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో మోమిడి ప్రభుత్వ పాఠశాల నందు ఘనంగా నిర్వహించారు. ఇంకా ఈ ఆయుర్వేద జాతీయ వారోత్సవాలను వివిధ పాఠశాలల నందు కూడా నిర్వహించారు. మంగళవారం మోమిడిలోని డిస్పెన్సరీ లో ధన్వంతరి పూజ కార్యక్రమం కూడా నిర్వహించారు. ఇందులో ఆయుర్వేద వైద్యులు కలపాటి శేఖర్, ఏఎన్ఎం డిరిట, ఆఫీస్ సబార్డినేట్ హైమావతి, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది అశోక్, నాగరాజు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



**గూడూరు మేజర్‌న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ ప్రజలందరి బాధ్యతని అందులో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని సీనియర్ రొటేరియన్ ఎల్లసిరి గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రోటరీ క్లబ్ గూడూరు వెస్ట్ ఆధ్వర్యంలో గూడూరు పట్టణం లోని సాయి ఎన్ క్లేవ్ నందు పలు రకముల యాభై మొక్కలను నాటడం జరిగినది. ఈ సందర్భంగా సీనియర్ రొటేరియన్ గోపాల్ రెడ్డి, శ్రీ కంటి రామ్మోహన్ రావు, రోటరీ క్లబ్ అధ్యక్షులు నాసిన నాగులు, ప్రధాన కార్యదర్శి చోళవరం గిరిబాబులు మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో రొటీరియన్లు , పి.ఎం రావు, కృష్ణం రాజు , వాసు . బాల సుబ్రహ్మణ్యం , బాలరామి రెడ్డి, గోగుల వెంకట కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు పంపిణీ



**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మంగళవారం తొట్టంబేడు మండలం పెద్దకన్నలి పాఠశాలలో బహుమతులు పంపిణీ చేశారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పరంధామయ్య, వీరరాఘవరెడ్డి, మండల స్పోర్ట్స్ కో-ఆర్డినేటరు ఆనందబాబు, వ్యాయామ ఉపాధ్యాయులు శివరంజని, సుకుమార్, చెంగల్రాయులు, జయసింహ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వంతో కార్యకర్త కుటుంబానికి భరోసా



**ఓజిలి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో కార్యకర్తకు టుంబానికి, నాయకులకు భరోసా లభిస్తుందని ఆపదలో ఉన్న కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచే పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుతో కార్యకర్తలకు, నాయకులకు,ఆర్థిక భరోసా చేకూరుతుందని ఈ సభ్యత నమోదు కార్యక్రమంలో ప్రతి కార్యకర్త, ప్రతి ఒక్క నాయకుడు, ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలుగుదేశం నాయకులు డాక్టర్ దార అంకయ్యపేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 రూ.సభ్యత్వ రుసుంతో కార్యకర్తతో, నాయకులతో పాటు వారి కుటుం బానికి భరోసా, భద్రత ఉంటుందని ఆయన చెప్పారు. ప్ర మాదవశాత్తు మరణిస్తే తక్షణం మట్టిఖర్చుల కిం ద రూ.10వేలు అందించడంతోపాటు కార్యకర్త కు టుంబానికి పార్టీ అండగా ఉంటుందని వివరించారు. రూ.లక్ష చెల్లిస్తే శాశ్వత సభ్యత్వం ఉంటుం దని, దేశంలో ఏ పార్టీకి లేని విధంగా కార్యకర్తల కు, నమ్మినవారికి అండగా ఉండే విధంగా కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవ చూపారని చెప్పారు. కావున ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, సులూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎంపీ నెలవుల సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు లో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమాన్ని మండలంలోని ప్రతి గ్రామంలో విజయవంతం చేద్దామని ఆయన కోరారు.

## అప్పుడేం గా--లు కాస్తున్నారా.. సంఘాలకు టీడీపీ నేతలు సూటి ప్రశ్న



**డక్కిలి మేజర్‌న్యూస్:** తహసిల్దార్ కార్యాలయంలో 2023-24 మధ్య కాలంలో రెవిన్యూ రికార్డులను తారుమారు చేశారంటూ కొన్ని సంఘాల నాయకులు మీడియా సమావేశాలు పెట్టి ఆరోపణలు చేయడం పై స్పందించిన డక్కిలి మాజీ జడ్పీటీసీ సభ్యులు ఏలేశ్వరం రావ చంద్రయ్య నాయుడు, మండల టీడీపీ అధ్యక్షుడు పోలంరెడ్డి కోటేశ్వరరెడ్డి, మండల టీడీపీ ఉపాధ్యక్షులు పులి జనార్ధనరెడ్డి, డక్కిలి చంద్రారె డ్డిలు ఘాలుగా స్పందించారు. మంగళవారం మీడియా సమావేశం లో మాట్లాడుతూ అప్పుడేం గాడిదలు కాస్తున్నారా అంటూ సంఘాల నేత లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో మంగళవారం మండలంలోని పలు గ్రామాల టీడీపీ నాయకులతో కలసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంత మంది అధికారులను బెదిరించడం, స్వార్థ ప్రయోజనాల కోసం సం ఘాలకు చెందిన నాయకులు మీడియా సమావేశాలు పెట్టి ఎప్పుడో విషయాలను కొత్తగా జరిగినట్లు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అధికా రులు ఎవ్వరూ భయపడాల్సిన పనిలేదన్నారు. ఉమ్మడి కూటమి పాలన పారదర్శకంగా ఉందని వివరించారు. అన్ని గ్రామాలలో రెవిన్యూ సదస్సులు జరుగుతున్నట్లు తెలియజేశారు. సీఎం చంద్రబాబు పాలనలో అవినీతి రహిత పా లన గతంలో జరిగిందని, నేడు అదే పాలన జరుగుతున్నట్లు స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో రెవిన్యూ రికార్డులు పెద్ద ఎత్తున అక్రమాలు చోటు చేసుకున్నాయని, ఆరికార్డులు సరిచేసేందుకు ప్రస్తుతం క్షేత్ర స్థాయిలో ఎవ్వరు ఉన్నారో తెలుసుకొని రికార్డులను సరిచేసి అసలైన అబ్ధిదారను గుర్తిస్తున్నట్లు వివరించారు. అధికారులను నిత్యం బెదిరిస్తూ సొంత ప్రయోజనాలకు వాడుకోవాలని సంఘాల నాయకులు పాల్పడితే ఊ -కునేది లేదని వారు హెచ్చరించారు. ఐదు సచివాలయాల్లో సచివాలయ సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నట్లు చేసిన ఆరోపణల్లో నిజం లేదని బిటే నిరూపించాలని సవాల్ విసిరారు. ఇప్పటికైవారు బ్లాక్మెయిలింగ్కు పాల్పడటం మానుకోవాలని చెప్పారు. అధికారులను మేము ఒక్కటే చజేస్తున్నాం, ఎవ్వరికీ భయపాడాల్సిన అవసరం లేదు. నిభంధనలను పాటిస్తూ రైతులకు సాయం చేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. అనంతరం వారు ఈ విషయాల గురించి స్థానిక తహసిల్దార్ ఎం శ్రీనివాసులుతో చర్చించి వినతి పత్రం అందచేశారు. కూటమి నాయక నిజాయితీ అధికారులకు ఎప్పుడూ అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకు ముద్దా మునిస్వామి రెడ్డి, పోకూరు మేష్, మునిరత్నం, మునిక్రిష్ణయ్య, శివప్రసాద్, తిరుపతి పెంచలయ్య, దందోలు పెంచలరెడ్డి తదితరులు వున్నారు.

## వరిలో నారు మడి యాజమాన్యంతో అధిక దిగుబడులు



**కోట/వాకాడు, మేజర్ న్యూస్:** వరిలో నారుమడి యాజమాన్యంతో అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ శాఖ అధికారి నిరంజన్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం కోట మండలంలోని జరుగుమల్లి తిమ్మ నాయుడుపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు నారుమడి యాజమాన్యం పై అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ నారుమడిలో ఒక ఎకరా ప్రధాన పొలంకి 5 సెంట్లు నారుమడి ఏర్పాటు చేసుకొని 2 నత్రజని ( విత్తనం చల్లేముందు 1కేజీ విత్తనం, విత్తిన 15 రోజులు ముందు మరోక 1కేజీ), 1కేజీ భాస్వరం, 1కేజీ పొటాష్ నిచే ఎరువులు దుక్కిలో వేయాలన్నారు. జింక్ లోపాన్ని గమనిస్తే లీటరు నీటిలో 2గ్రాములు జింకు సల్ఫే ద్రావణాన్ని పిచికారీ చెయ్యాలని పేర్కొన్నారు. విత్తిన 10రోజులకు కార్బోఫ్యూరాన్ 3 గుళికలు సెంట్ నారుమడికి 160 గ్రాములు (లేదా) నారు తీయడానికి 7రోజులుముందు 1సెంటు నారుమాడికి 160 గ్రాములు కార్బోఫ్యూరాన్ గుళికలు ఇసుకలో కలిపి పలుచగా నీరు ఉంచి వేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివో ఏలు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా హాథిరామ్ బావాజీ బర్సీ మహొత్సవాలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీస్వామి హతిరాం బాలాజీ ఆలయం వ్యవస్థాపక అధ్యక్షులు, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు బి.శివా నాయక్ ఆధ్వర్యంలో వేదాంతపురంలోని శ్రీస్వామి హతిరాం బావాజీ ఆలయంలో మంగళవారం 595వ హాథిరామ్ బావాజీ బర్సీ మహొత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. బర్సీ మహొత్సవంలో



భాగంగా శ్రీసేవాలాల్ మహారాజ్ జన్మస్థలం సేవగడ్ గుత్తి నుండి ప్రారంభమయ్యే బంజారా అఖండ జ్యోతి తండలన్ని పర్యటిస్తూ గాంధీ రోడ్ లోని హాథిరాంమఠంలో దర్శించి మహా భోగ్ బండరో హొమం నిర్వహించడం జరిగిందన్నారు. సప్తగిరులు అయినా తిరుమలలో వెలసిన బాలాజీ మందిరం ప్రక్కన ఉన్న హతిరామ్ మఠంలో పూజలు నిర్వహించారు. అనంతరం క్రీస్తుశకం 1529లో పాప వినాశనం శ్రీవేణుగోపాల స్వామి మందిరం పక్కన జీవ సమాధి అయిన హాథిరాం బావాజీ వారిని దర్శించుకొని భోగ బండారో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందులో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాలకు సంబంధించిన బంజారా భక్తులు, స్వాములు భక్తిశ్రద్ధలతో పాల్గొంటూ పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తర భారతదేశం నుంచి హథిరాం వారి వారసులతో రంగ రంగ వైభవంగా బంజారా వేషధారణలతో కళా సంప్రదాయాలతో నృత్యం నాటకాలతో ప్రదర్శన జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కిషోర్, శివా ప్రసాద్, శ్రీనివాసులు ఆర్టీసీ కుసుమ హరి, గోబ్రే నాయక్, బాలాజీ, లలిత, ఆల్ ఇండియా బంజారా సేవా సమితి నాయకులు, బంజారా భక్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** సమీరా వచ్చేస్తున్నా. ఇంకో 15 నిమిషాల్లో నీ ముందుంటా. నువ్వేం కంగారు పడకు. బాబు తిన్నాడా..! నువ్వూ భోజనం చేసి పడుకో..'ఐ యామ్ ఆన్ ది వే' అన్న భర్త తెల్లారే సరికి విగత జీవిగా దర్శనమిచ్చాడు. కట్టుకున్న భార్యకు పుట్టెడు దు:ఖాన్ని మిగిల్చాడు. ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తాపడి ఓ యువకుడు మృతి దుర్మరణం పాలయ్యాడు. ఈ విషాదకర ఘటన తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలం రామానాయుడు ఎస్టీ కాలనీ సమీపంలో సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే....బుచ్చినాయుడుకండ్రిగ మండలం జోగికండ్రిగకు చెందిన కొప్పల ధర్మయ్య కుమారుడు కొప్పల నారాయణ(25) డిగ్రీ వరకు చదివి రౌతు సూరమాల సమీపంలోని ఓ ప్రైవేట్ పరిశ్రమలో ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. నారాయణకు పెళ్ళకూరు మండలం నెలబల్లి దళిత వాడకు చెందిన సమీరాతో ఏడాదిన్నర కిందట వివాహమైంది. వీరికి ఏడాది వయసున్న కుమారుడు ఉన్నాడు. ఈ క్రమంలో భార్య సమీరా కొడుకుతో కలిసి పుట్టింటికి వెళ్ళింది. ఆమెను చూసేందుకు నారాయణ రెండు రోజుల కిందట నెలబల్లి వెళ్లాడు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం వ్యక్తిగత పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంలో శ్రీకాళహస్తి పట్టణానికి వెళ్ళాడు. తిరిగి వస్తూ తన మేనత్త ఊరైన తాటిపర్తికి చేరుకున్నాడు. రాత్రి పదవుతున్నా నారాయణ ఇంటికి రాకపోవడంతో సమీరా భర్తకు ఫోన్ చేసింది. ఎక్కడున్నావంటూ ఆరా తీయడంతో తాటిపర్తిలో ఉన్నానని... మరో 15 నిమిషాల్లో మీ ముందుంటాననీ, కంగారు పడొద్దని నారాయణ సమాధానం ఇచ్చాడు. ఈ క్రమంలో నెలబల్లికి వెళ్తుండగా మార్గ మధ్యలో నాయుడు పేట-మదనపల్లి జాతీయ రహదారికి అతి సమీపంలో రామానాయుడు ఎస్టీ కాలనీ వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి బండ రాయిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ నారాయణ అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. బండరాయిని ఢీకొట్టిన సమయంలో నారాయణ బైక్ తోపాటు ముళ్లపొదల్లో పడిపోవడంతో అటుగా వెళ్లిన వాహనదారుల⁻ కవరికి కనిపించని పరిస్థితి. ఇప్పుడే వస్తున్నానన్న భర్త తెల్లారైనా ఇంటికి చేరకపోవడంతో సమీరా తాటిపర్తిలోని తమ బంధువులకు సమాచారం ఇచ్చింది. దీంతో వారు ఆరా తీయగా ముళ్లపొదల్లో విఘత జీవిగా పడి ఉంటాన్ని చూసి నిర్ఘాంతపోయారు. సమాచారం అందుకున్న తొట్టంబేడు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్ఐ ఈశ్వరయ్య తెలిపారు.

# గ్రామాలలో పారిశుద్ధ్య పనుల నిర్వహణ చేపట్టండి

**రక్షిత మంచి నీటి ట్యాంకులను 15 రోజులకొకసారి క్లోరినేషన్ చేయండి**

**పన్నుల వసూళ్లపై దృష్టి సారించండి**

**గ్రామాల పరిశుభ్రతపై శ్రద్ధ పెట్టండి**

**సచివాలయాలను తనిఖీ చేసి సిబ్బంది సమయ పాలనను పరిశీలించండి**

**చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం, మెరుగ్గా పారిశుధ్య నిర్వహణ చేపట్టడం, పన్నుల వసూళు సంబంధిత అంశాలపై ఎంపిడిఓలు, ఈఓపిఆర్‌డిలు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఆ దిశగా పని చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఎంపిడిఓలు, ఈఓపిఆర్‌డిలను ఆదేశించారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరం నందు ఎంపిడిఓలు, ఈఓపిఆర్‌డిలతో ప్రజారోగ్య పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలు, పారిశుధ్య నిర్వహణ, రక్షిత మంచి నీటి సరఫరా, పన్నుల వసూళ్ళు, సిసి రోడ్లు ల పురోగతి, సచివాలయ తనిఖీ సంబంధిత అంశాల పై జిల్లా కలెక్టర్ జెడ్పి సిఈఓ రవికుమార్ నాయుడు, డిపిఓ పార్వతితో కలసి సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్య పరిరక్షణకు అధిక ప్రాధాన్యత నిస్తున్నదని, ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అవసరమైన చర్యలు తీసుకునేలా పంచాయతీ సెక్రెటరీలకు దిశా నిర్దేశం చేయాలన్నారు. పారిశుధ్య లోపం కారణంగా భవిష్యత్తులో అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉండేలా తాగునీటి ట్యాంక్ లను ప్రతి 15 రోజులకోసారి క్లోరినేషన్ చేయించాలన్నారు. కలరా,డయేరియా, హెపటైటిస్, టైఫాయిడ్ వంటి వ్యాధులకు కారణమైన బాక్టీరియా, వైరస్ లు నీటి ద్వారానే వ్యాప్తి చెందుతాయని, ఈ వ్యాధులు ప్రబలకుండా ఎంపిడిఓ లు, పంచాయతీ సెక్రెటరీలు, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వీటితో పాటు బహిరంగ మలమూత్ర విసర్జన, తాగునీటి పైప్‌లు లీక్ అయి మురుగు నీటితో కలవడం ద్వారా వ్యాధులు వ్యాప్తి చెందుతాయని, పారిశుధ్య లోపం, కలుషిత నీటిని త్రాగడం ద్వారా ప్రజలు అనారోగ్యానికి గురవుతారన్నారు. క్రమం తప్పకుండా నీటిని శుద్ధి చేయడం, చెరువులు, తాగునీటి వనరులున్న ప్రాంతాలలో బహిరంగ మలమూత్ర విసర్జన అరికట్టాలన్నారు. గ్రామాలలో ఇంకనూ వ్యక్తి గత మరుగుదొడ్లు లేని వారిని గుర్తించి వీటి నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపిడిఓలు తమ పరిధిలోని తాగునీటి ట్యాంక్ లను, ఓవర్ హెడ్ ట్యాంక్‌లను ప్రతి 15 రోజులకోసారి శుద్ధి చేయించి జియో ట్యాగింగ్ ద్వారా ఫోటోలు, వీడియోలను రికార్డు చేయాలని, తదనంతరం వీటిని పరిశీలించడం జరుగుతుందన్నారు. శుద్ధి చేయని ట్యాంకుల వివరాలను డిఎంఅండ్ హెచ్ఓ రిపోర్ట్ తయారు చేసి సమర్పించాలన్నారు. పంచాయతీ సెక్రెటరీలు ఏఎన్ఎంలతో సమన్వయం చేసుకుని వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పన్నుల వసూళ్లకు సంబంధించి ఎక్కువ శ్రద్ధ చూపాలని, తద్వారా గ్రామ పంచాయతీలను మరింతగా అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందని సూచించారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణకు సంబంధించి ఉన్న వనరులన్నిటినీ సద్వినియోగం చేసుకునేందుకు ఎంపిడిఓలు ఒక ప్రణాళికను సిద్ధం చేసుకుని అందుకు అనుగుణంగా పారిశుధ్య సిబ్బందిని, అందుకు అవసరమైన యంత్రాలను ఒక చోట చేర్చి గ్రామాన్ని పరిశుభ్రంగా చేసిన అనంతరం ప్రణాళికా ప్రకారం మరొక గ్రామాన్ని పరిశుభ్రం చేయడం ద్వారా అన్ని గ్రామాలు పరిశుభ్రంగా ఉంచేందుకు అవకాశం ఉంటుందన్నారు. పారిశుధ్య నిర్వహణ పర్యవేక్షణను జెడ్పి సిఈఓ, డిపిఓ, ఎంపిడిఓలు, ఈఓపిఆర్‌డిలు ఖచ్చితంగా చేయాలన్నారు. తనిఖీలకు వెళ్ళిన సమయంలో ఫీవర్ కేసులు నమోదైన వివరాలను పరిశీలించాలని, తద్వారా మండల టీం అప్రమత్తంగా ఉండేందుకు అవకాశం ఉంటుందన్నారు. సిసి రోడ్లు మంజూరైన మండలాలలో అందుకు సంబంధించిన బిల్లులను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. సచివాలయ సిబ్బంది పనితీరును పరిశీలించాలని సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ సేవలు అందించే విధంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి తగుసూచనలు చేయాలన్నారు. తనిఖీల సమయంలో సిబ్బంది హాజరు, గైర్హాజరు, గ్రీవెన్స్ రిజిష్టర్‌లు, ప్రభుత్వ పథకాలు లబ్ధికి అందిన దరఖాస్తులు, సంబంధిత అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. గైర్హాజరైన సిబ్బందిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



## కార్తీక మాసం వాల్ పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ దువ్వూరు భారతమ్మ

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** నెల్లూరు మూలపేటలోని అన్నపూర్ణ ఆలయంలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో మంగళవారం ఆవిష్కరించిన కార్తీకమాసం వాల్ పోస్టర్ కార్యక్రమంలో చిట్టమూరు మాజీ జడ్పిటిసి సభ్యురాలు దువ్వూరు భారతి రెడ్డి పాల్గొన్నారు.



## మాజీ మంత్రి పరసా రత్నంతో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం నేత మాజీ మంత్రి పరసారత్నం తిరుపతి వారి స్వగృహంలో అనారోగ్యం కారణంగా రెస్ట్ తీసుకుంటున్నారు. వారిని మంగళవారం మంత్రి అనగాని సత్య ప్రసాద్, శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, తెలుగుదేశం నేత నరసింహ యాదవ్ తదితరులు పరామర్శించారు.

# బాలలు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి: కేసలి అప్పారావు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో బాలలు అందరూ సోషల్ మీడియాకు, సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సైబర్ నేరాల పట్ల అవగాహన పొంది ఉండాలనీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు, సభ్యులు జంగం రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. మంగళవారం తిరుపతిలో భీమాస్ ప్యారడైజ్ హోటల్‌లో పిల్లలపై ఆన్‌లైన్ సెక్సువల్ దోపిడీ మరియు సైబర్ నేరాలు అనే అంశంపై చిల్డ్రన్ ఆఫ్ఇండియా ఫౌండేషన్ వారు రాష్ట్ర బాలలహక్కుల కమిషన్ వారి సమన్వయంతో ఒక సదస్సు నిర్వహించారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలనీ సైబర్ నేరస్తులు నూతన సాంకేతిక పరిజ్ఞానంతో బాలలుపై అనేక అసాంఘిక కార్యకలాపాలుకు పాల్పడుతున్న తరుణంలో వాటి గురించి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అప్పారావు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఇటువంటి దురదృష్ట కరమైన సంఘటనలపై ఉక్కు పాదం మోపుతుందని ప్రతి జిల్లాలో ఒక ప్రత్యేక సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్‌ను ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడం శుభపరిణామం అని తెలిపారు. ఇటీవల కాలంలో కొంతమంది బాలలు ఆన్లైన్ మోసాలు, డ్రగ్స్ రాకెట్‌లో ఇరుక్కొని వాటిని సరఫరా చేస్తూ చెడు స్నేహాలకు, దురలవాట్లుకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, అసాంఘిక కార్యకలాపాలు సాగిస్తున్నారన్నారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ ప్రతి రోజు ఎదో ఒక చోట బాలలుపై అఘాయిత్యాలు, ఫొటోలు మార్ఫింగ్ చేసి భయపెట్టి బెదిరింపులకు పాల్పడుతున్నాడన్నారు. వీటిని పూర్తిస్థాయిలో నిర్మూలించడానికి చేపట్టవలసిన కార్యక్రమాలు గురుంచి అందరూ చర్చించి ఒక నివేదికను రూపొందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు రాజేంద్ర ప్రసాద్, సిఐఎఫ్ సీనియర్ ప్రోగ్రామ్ఆఫీసర్ సుబ్రతకుమార్ పాండా, గౌరీ మేనేజర్ సిఐఎఫ్ కొండప్ప కోఆర్డినేటర్ సిఐఎఫ్ యూత్అంబాసిడర్ దేదీప్య, రాయలసీమప్రాంతానికి, నెల్లూరు జిల్లాకు సంబంధించిన జిల్లా బాలల సంక్షేమ సమితి అధ్యక్షులు, మిషన్ వాత్సల్య అధికారులు, మతపెద్దలు, యూత్ అంబాసడర్లు, తిరుపతిజిల్లా సైబర్ నేరాల పర్యవేక్షణ చేస్తున్న పోలీసు సిబ్బంది, స్వచ్ఛంధసంస్థల ప్రతినిధులు, పాల్గొన్నారు.





## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**చంద్రగిరి నియోజకవర్గం :**
1.చంద్రగిరి, 2.పాకాల, 3.చిన్న గొట్టికల్లు, 4.ఎర్రవారి పాలెం

**వెంకటగిరి నియోజకవర్గం :**
1. బాలాయపల్లి

**సత్యవేడు నియోజకవర్గం :**
1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం, 4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

| | |
|---|---|
| **కె.సురేష్‌బాబు** (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232 | **ఎన్.లక్ష్మీనారాయణ** (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116 |

## రాష్ట్ర స్థాయి రగ్బి క్రీడా పోటీలకు ఎంపికైన నిత్యశ్రీ ని అభినందించిన ఉపాధ్యాయులు



**కుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని టీ సదుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని నిత్యశ్రీ రాష్ట్ర స్థాయి రగ్బి క్రీడా పోటీలకు ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మంగళవారం అభినందించారు.రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారుల ఎంపిక నిమిత్తం సత్యవేడు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన పోటీలల్లో టి.సదుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్తిని నిత్యశ్రీ అండర్17 విభాగంలో రగ్బి క్రీడల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారు.స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నిర్వహించే రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్తిని నిత్యశ్రీ ని ప్రధానోపాధ్యాయులు పద్మనాభ రాజు, ఫిజికల్ డైరెక్టర్ ప్రకాశ్, ఉపాధ్యాయులు అభినందించారు.

## కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి ఆర్థిక సహాయం



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం పెద్ద దళితవాడ చెందిన దిలీప్ 12 సంవత్సరాలు.ఏడవ తరగతి వరకు చదువు.కిడ్నీ సంబంధమైన వ్యాధి ఊపిరితిత్తుల్లో నీరు చేరడం, డెంగ్యూ జ్వరం ఇబ్బంది పడడం.అమ్మ నాన్నలు చనిపోయారు.అమ్మమ్మ (మురగమ్మ) వద్ద ప్రస్తుతం కార్వేటి నగరం పెద్ద హరిజనవాడలో నివాసం, జనసేన పార్టీ ఆధ్వర్యంలో దిలీప్ పరామర్శించి, ఆరోగ్య స్థితిగతులు తెలుసుకొని పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి మెరుగైన వైద్య సహాయం కొరకు శ్రద్ద తీసుకుంటామని హామీ ఇచ్చిన జనసేన నియోజకవర్గ ఇంచార్జి యుగంధర్ పొన్న, ఈ కార్యక్రమంలో జనసేన కార్వేటినగరం టౌన్ కమిటీ అధ్యక్షులు రాజేష్, మండల ఉపాధ్యక్షులు విజయ్, మండల ప్రధాన కార్యదర్శి ఉదయ్, నియోజకవర్గ యువజన కార్యదర్శి అన్నామలై, నాయకులు జగదీశ్, జనసైనికులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ప్రత్యేక పూజలు



**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం అమ్మవారికి, పాలు, పెరుగు ,తేనె, హరిద్రవం, పసుపు, కుంకుమ అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించి, రాహుకాలం పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంకాల పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో ఉదయం ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అమావాస్య రోజు శుక్రవారం ఉదయం ఆలయం వద్ద అమ్మవారికి పాలాభిషేకం నిర్వహించడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో హాజరై పాలాభిషేకాన్ని విజయవంతం చేయాలన్నారు, కార్యక్రమంలో భక్తులు మహిళలు అర్చకులు జగదీష్ పాల్గొన్నారు.

## కుప్పం డిగ్రీ కళాశాలలో ఘనంగా ముందస్తు దీపావళి సంబరాలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం డిగ్రీ కళాశాలలో 'ప్రీ దివాలి ఫెస్ట్' పేరుతో దీపావళి సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలతో, రంగువల్లులతో, మట్టి దీపాలతో కళాశాలను సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ సాగర్ రాజు మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయాన్ని ప్రస్తావిస్తూ ప్రతి విద్యార్థి ఉన్నత విలువలతో కూడిన జీవిత మార్గాన్ని ఎన్నుకొని తమ వారందరి జీవితాలలో వెలుగులు నింపి అందరికీ ఆదర్శ ప్రాయం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డి.సుధారాణి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



### దేశం లోనే సంచల నిర్ణయం

# దీపావళి పండుగ కానక ఉచిత గ్యాస్ సిలిండర్

### - టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్




**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్ :** భారతదేశ రాజకీయ చరిత్రలోనే మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ అందించడం ఒక సంచలనంగా మిగిలిపోతుందని సూపర్ 6 పథకం అమలు లో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్ ఇస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. నేడు ఇచ్చిన హామీ మేరకు నెరవేర్చడం జరిగిందని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ తెలిపారు. మంగళవారం స్థానిక టిడిపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ కూడా ఆడబిడ్డలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునే ,ఒక పెద్ద కొడుకు లాగా ఈరోజు ప్రతి ఇంటికి ఉచిత గ్యాస్ సిలిండర్ ఇవ్వడానికి దీపావళి పండగనాడు అంకురార్పణ జరుగుతుంది. రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు అందించే కార్యక్రమాన్ని ఈనెల 31వ తేదీ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించడం భారతదేశ రాజకీయాల్లోని ఒక సంచలనం. ప్రతి పక్ష నాయకులు మాట్లాడితే సూపర్ 6 అమలు చేయండి అని సవాలు విసిరారువిసిరి నాయకులు ఎప్పుడుఎక్కడ దాగి ఉన్నారు. చంద్రబాబు నాయుడు తల్లి తాను చిన్నప్పుడు ఉన్నప్పుడు కట్టెల పొయ్యిలో అన్నం వండేది, ఆమె పడే కష్టాలు చూసి తన తల్లి పడ్డ కష్టం , ఏ తల్లి పడకూడదని ఈరోజు ప్రతి యొక్క తెల్ల రేషన్ కార్డుదరుడికి మూడు గ్యాస్ సిలిండర్ల సంవత్సరానికి ఇవ్వడానికి పథకాన్ని ఏర్పాటు చేయడం జరిగింది .మహిళలకు దీపావళి పండగ కానుకగా, మూడు గ్యాస్ సిలిండర్ లు ఇచ్చినటువంటి చరిత్ర తెలుగుదేశం పార్టీది, నారా చంద్రబాబునాయుడు గ్యాస్ సిలిండర్ తీసుకున్న రెండు రోజులకే మీ ఖాతాకి డబ్బులు వేసే విధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది. పల్లె పల్లె నా పండగ వాతావరణం నెలకొని ఉంది ఉచి తెలిపారు గ్యాస్ సిలిండర్లతో పల్లె లో పండగ వాతావరణం నెలకొనే ఉంది. ప్రతిపక్షాలు ఈరోజు ఈ పథకం చూసి బాధలు తట్టుకోలేక, తేలు కుట్టిన దొంగలు లాగా ఉన్నారు . చెప్పిన మాట, ఆడి తప్పడం, మరమ తిప్పడం తెలుగుదేశం పార్టీ డీఎన్ఏ లో లేదని నిరూపించడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఒక కోటి 45 లక్షలు ఉన్నాయి. రాష్ట్ర ఖజానా పైన దాదాపు 3 వేల కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం భారమైనప్పటికీ, దీన్ని భారంగా భావించకుండా ఒక బాధ్యతగా భావించి మహిళలకి దీపావళి పండుగ కానుక ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధపడటం ఒక చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపి జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు మేషాక్, టిడిపి ఎస్సీ సెల్ నాయకుడు సురేష్, టి సి సత్య మాజీ తెలుగు యువత అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతులు పారదర్శకంగా నిర్వహించడి

### - ఏపీటీఎఫ్ జిల్లా శాఖ విజ్ఞప్తి

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** మునిసిపల్ ఉపాధ్యాయుల పదోన్నతులను పారదర్శకంగా నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ అధ్యక్షులు గోపినాథ్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏ డి వెంకటేశ్వర్లుని ఆ శాఖ కలిసి, ఇటీవల మునిసిపల్ ఉపాధ్యాయుల పదోన్నతులకు సంబందించిన షెడ్యూల్ రాష్ట్ర విద్యా శాఖ విడుదల చేసిన సందర్భంగా జిల్లా లోని అన్నీ మున్సిపాలిటీ పరిధిలోని ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చెయ్యాలని,క్యాడర్ వారీగా ఖాళీలను,రోస్టర్ జాబితాను ప్రదర్శించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్తార్ అహ్మద్, గోపి తదితరులు పాల్గొన్నారు.





## ఆర్ కే వి బి పేట పంచాయతీలో పొలం పిలుస్తోంది

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగర్ మండలం ఆర్ కే వి బి పేట పంచాయతీలో జరుగుతున్న పొలం పిలుస్తోంది కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ, అనుబంధ శాఖల వారి అద్వర్యంలో ప్రస్తుత పరిస్థితుల్లో సాగులో ఉన్న సాంకేతిక సమస్యలు వాటి పరిష్కారాల దిశగా ముందుకు సాగాలని కోరారు, నానో యూరియా, నానో డీ ఏ పి ద్రవ ఎరువుల వాడటం ద్వారా 80- 90% వినియోగ సామర్థ్యం పెరగటమే కాకుండా 8% అధిక దిగుబడులు పొందవచ్చుని తెలిపారు. రైతులు స్వయంగా వాడుకోడానికి ప్రకృతి వ్యవసాయం ద్వారా కూరగాయలు, పండ్లు సాగు చేసుకోవాలని తద్వారా రైతులు తమ ఆరోగ్యం సంరక్షించుకోవచ్చు అని తెలిపారు, వ్యవసాయ అధికారి హేమలత మాట్లాడుతూ పి.ఎం.కిసాన్ పడని రైతులు తమ పట్టా పట్టాదారు పాస్ పుస్తకాలు జిరాక్స్ ఆర్ ఎస్ కే లందు సంప్రదించాల్సిందిగా తెలిపారు, వెటర్నరీ డాక్టర్ గొర్రెలు మేకల్లో నట్టల నివారణ మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు,సెరికల్చర్ రాయితీల గురించి రైతులకు వివరించడం జరిగింది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నీమాస్త్రం తయారీ విధానం వాటి ఉపయోగాలు వివరించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ జిల్లా రైతు అధ్యక్షులు నాగేశ్వరరాజు, రైతులు చంద్రమౌళి రాము రైతులు సచివాలయం సిబ్బంది అనుబంధశాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రాంగణ ఎంపికల్లో 122 మందికి ఉద్యోగాలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్, సిడాప్, డిఆర్డిఏ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం భవాని నగర్ లోని గేట్ డిగ్రీ, పీజీ కళాశాలలో బహుళ జాతి సంస్థలు ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఇందులో 207 మంది యువతీ యువకులు ఇంటర్వ్యూలకు హాజరుకాగా 122 మందికి కోల్మాన్ మాన్ సర్వీసెస్, ముత్తూట్ గ్రూప్, జస్ట్ డయల్, అపోలో ఫార్మసీ, ఎక్సెస్ బ్యాంక్ లో ఉద్యోగాలు లభించినట్లు గేట్ విద్యాసంస్థల చైర్మన్ పి విజయ తెలిపారు. ప్రాంగణ ఎంపికలకు సహకరించిన సంస్థలకు, ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు అభినందనలు తెలిపారు. గేట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎం రమేష్ మాట్లాడుతూ కమ్యూనికేషన్ స్కిల్స్, రెస్యూమ్ ప్రిపరేషన్ గురించి వివరించారు. ఈ ప్రాంగణ ఎంపికలలో హాజరైన బహులు జాతి సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. అనంతరం ఉద్యోగాలు పొందిన వారికి ఆఫర్ లెటర్ అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి ఆర్ లోకనాథం మాట్లాడుతూ జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో ప్రతినెల జాబ్ మేళా నిర్వహిస్తామన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకొని మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్ ఇన్చార్జి రద్దీ, గేట్ విద్యాసంస్థల సిబ్బంది రేవతి, యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ సిబ్బంది, ఏపీ ఎస్ ఎస్ డి సి సిబ్బంది పాల్గొన్నారు.



## డ్రగ్స్ వ్యసనానికి వ్యతిరేకంగా ర్యాలీ



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** డ్రగ్స్ వ్యసనానికి బానిస కావద్దు అంటూ వెదురుకుప్పం ప్రభుత్వం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నపూర్ణ శారద ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులచే ర్యాలీని నిర్వహించారు. డ్రగ్స్ వాడకం వలన కలిగే అనర్థాలు గురించి ప్రిన్సిపాల్ ర్యాలీలో విద్యార్థులచే నినాదాలు చేయించారు. మత్తు పదార్థాల వాడకం వలన కుటుంబాలు వీధిన పడతాయని ఆమె అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆయుర్వేదం ప్రపంచానికి భారత్ అందించిన వరం



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** ప్రపంచానికి భారతదేశం అందించిన అద్భుత వరం ఆయుర్వేదం డీ.ఎం.పురం ఆయుర్వేద డాక్టర్ దీపిక తెలిపారు.మంగళవారం పాఠశాల ఆవరణలో జాతీయ ఆయుర్వేద దినోత్సవం ప్రాశస్త్యం గురించి హెచ్.ఎం కేశవులు అధ్యక్షతన విద్యార్థులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఆశ్వయుజ మాసం శుక్లపక్షంలో త్రయోదశి రోజున ధన్వంతరి ఆయుర్వేద మహా గ్రంథాన్ని అందించిన రోజు ఈరోజు అని వివరించారు.కఫ,వాత,పిత్త ప్రకృతిగా ప్రతి రోగానికి శాశ్వతనివారణ ఆయుర్వేద వైద్యం అందిస్తుందని తెలిపారు.ప్రతి విద్యార్థి ఆరోగ్య దేవత అయిన ధన్వంతరిని ప్రార్థిస్తే మంచి ఆరోగ్యం లభిస్తుందని ధన్వంతరి మంత్రాన్ని ఉపదేశించారు. కార్యక్రమంలో హెచ్.ఎం కేశవులు, ఉపాద్యాయులు తిరుమల రాజు,డిల్లి బాబు, వెంకటరమణయ్య, రాములు, రంజిత్ కుమార్ ,సరస్వతి, మాలతి, సుమతీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాలో చిత్తూరు ప్రథమస్థానం



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** రాష్ట్రస్థాయి బాలబాలికల అండర్ 17 కబడ్డీ పోటీలు రాయచోటి నందు జరిగాయి ఈ పోటీల లో శ్రీకాకుళం జట్టును ఓడించి చిత్తూరు జిల్లా బాలికల కబడ్డీ టీం ప్రథమ స్థానంలో నిలవడం జరిగింది. చిత్తూరు జిల్లా కబడి టీం క్యాంపుకు సహకరించిన చౌడేపల్లి మండల టిడిపి అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి, నవీన్‌బాబు సహకారంతోనే ఈ విజయం చేకూరిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు రెడ్డి తెలియజేశారు. కబడ్డీ క్రీడలో బాలికలు రాణించడానికి మన పాఠశాల పి ఈ టి రాజేంద్ర కృషి అమోఘమని ప్రధానోపాధ్యాయులు నాగరాజ రెడ్డి అన్నారు.

## ఘనంగా నాగబాబు జన్మదిన వేడుకలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఆదేశాలతో మంగళవారం శ్రీకాళహస్తి కేంద్ర జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబు జన్మదినం సందర్భంగా నాయకులు, జనసైనికులు కేక్ కటింగ్ చేసి. జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం ఐటీ కోఆర్డినేటర్ కావలి. శివకుమార్. శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు తోట గణేష్. తొట్టంబెడు మండల ఇంఛార్జి పేట చంద్రశేఖర్. పట్టణ ఉపాధ్యక్షులు జ్యోతి రామ్,ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి. నాయకులు సురేష్. ఉదయ్. దినేష్. మని. దినేష్. లక్ష్మణ్, మహేష్. జనసైనికులు పాల్గొన్నారు.

## నాలెడ్జ్ అసైన్మెంట్ పరీక్షలలో శ్రీచైతన్య ప్రభంజనం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** దేశ వ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే నాలెడ్జ్ అసెస్మెంట్ పరీక్షల్లో శ్రీరామ నగర్ కాలనీ శ్రీచైతన్య విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఎంఏటిలో 27 మంది. పిఏటిలో 9 మంది. సిహెచ్.ఏటిలో 26 మంది విద్యార్థులు 2 దశకు అర్హత పొందారు. ఈ పరీక్షలలో సుమారు 62 మంది అర్హత సాధించడం అభినందనీయమని పాఠశాల ప్రిన్సిపాల్ రూపాదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఏజీఎం సురేష్ మాట్లాడుతూ చిన్నతనం నుండే పోటీ తత్వం పెంపొందించేలా సామర్థ్యాన్ని పిల్లలకు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ బాలాజీ. డీన్ సుబ్రమణ్యం. ఇన్చార్జి త్రివేణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తనిఖీకి వచ్చిన కోట ఎంఈఓ



**కోట మేజర్ న్యూస్ :** మండలంలో తిన్నెలపూడి గ్రామంలో మంగళవారం కోట మండలానికి సంబంధించిన ఎంఈఓ తనిఖీకి వచ్చారు. కోట ఎంఈఓ మధ్యాహ్నం పిల్లలు భోజనం చేసే సమయంలో వచ్చారు పిల్లలతో పాటు మధ్యాహ్నం భోజనం తిన్నారు . తిన్నెలపూడి స్కూల్ హెచ్ఎం చెంగమ్మతో పిల్లలు సిలబస్ లు ఎక్కడ వరకు వచ్చాయని తెలుసుకున్నారు పిల్లలతో కొంత సమయాన్ని గడిపారు పిల్లలతో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా లేవా అన్ని ఎంఈఓ తెలుసుకున్నారు . ఎంఈఓ మాట్లాడుతూ గవర్నమెంట్ స్కూల్స్ లో ఎన్ని వసతులు ఉంటాయని వాటి గురించి పిల్లలకు వివరంగా చెప్పారు

# ఎమ్మెల్యే పార్థసారథికి సత్కారం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ ఆదోని నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది మొట్టమొదటిసారి తిరుపతికి విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథికి బిజెపి నేతలు ఘనంగా సత్కరించారు. రెడ్డి అండ్ రెడ్డి కాలనీ బిజెపి కార్యాలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే పార్థసారథికి బిజెపి జిల్లా సాంస్కృతి విభాగం కన్వీనర్ గుండాల గోపీనాథ్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ దగ్గుమాటి శ్రీహరి రావు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేసి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే పార్థసారథి మట్లాడుతూ నియోజకవర్గంలో బిజెపి సభ్యత్వ నమోదు భారీ స్థాయిలో చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు టి సుబ్రమణ్యం రెడ్డి, మల్లారం రవిప్రసాద్, డాక్టర్ యుగంధర్, కోటేశ్వరరావు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్లకు స్వీట్లు టపాసులు పంపిణీ...

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలోని తాళ్లపాక బ్రదర్స్ ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని అన్నమయ్య సర్కిల్, పూర్ణకుంభం సర్కిల్, బస్టాండ్ దగ్గర ఉన్న తాళ్లపాక లక్ష్మీనారాయణ ఆటో స్టాండ్ ఆటో డ్రైవర్లకు పెద్ద ఎత్తున దీపావళి సందర్భంగా స్వీట్లు పంచి, టపాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాళ్లపాక బ్రదర్స్ మాట్లాడుతూ దీపావళి పండుగలు పురస్కరించుకొని నగరంలో ఉన్న పలు ఆటో స్టాండ్‌ల ఆటో డ్రైవర్లకు పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించి, యూనిఫామ్, స్వీట్లు పంచి టపాకాయలు అందజేశామన్నారు. అలాగే ఆటో డ్రైవర్ల కుటుంబాలలో వెలుగులు నింపాలని, ఈ దీపావళి పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని తెలియజేశారు. అనంతరం ఆటోలకు ఆయుధ పూజలు చేసి నగరంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాళ్లపాక దాము, తాళ్లపాక దేవరాజులు, తాళ్లపాక కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ సన్మానం

**పలమనేరు మేజర్ న్యూస్ :** పట్టణములో యం. పి.పి పాఠశాలలో పనిచేసిన ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన ఏ తిలగవతికి పదవి విరమణ సన్మాన సభ. మంగళవారం పలమనేరు పట్టణంలోని 38 సంవత్సరాలుగా ఉపాధ్యాయురాలుగా పనిచేసి 30-10-202 వ తేదీన పదవి విరమణ చేయనున్న ఏ.తిలగవతి కి మండలవిద్యాశాఖ అధికారిని పి.లీలరాణి బాలసుందరం ఆధ్వర్యంలోపదవీ విరమణ సభ (పండుగ రీత్యా ముందుగా )మండల విద్యాశాఖ కార్యాలయంలో నిర్వహించడంజరిగింది.ఈ సందర్భంగా యం ఈ ఓ మాట్లాడుతూ... ఈన్నాళ్లు ఉపాధ్యాయ వృత్తిలో పనిచేసిన మంచి శాంత స్వభావురాలు, పాఠశాలను ప్రగతిపథంలోనడపడానికి చాలా కృషి చేశారు. జీవితాన్ని బాగా గడపాలని కోరుకుంటున్నాను. అనంతరం తిలగవతి మాట్లాడుతూ.... నేను ఏ పాఠశాలలో పనిచేసిన అదే నా ఇల్లు అక్కడ ఉపాధ్యాయులే నా సహోదరి సహోదరులు అని చెప్పకొచ్చారు. ఇన్నాళ్లు నేను నా వృత్తిని విజయవంతంగా పూర్తి చేశారు. దీనికి కారణం నాతోటి పనిచేసిన ఉపాధ్యాయులే వారికి నా జీవితాంతం ఋణపడిఉంటాననితెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు ఆమెకు ఉపాధ్యాయులు బంధు మిత్రులచే ఘనంగా సన్మానంసన్మానించారు.



## జిల్లా కలెక్టర్ ను కలిసిన డీఈవో వరలక్ష్మి



**చిత్తూరు కలెక్టరేట్ మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన వరలక్ష్మి మంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమును అందజేశారు.

## ఉచిత గ్యాస్ సద్వినియోగం చేసుకోండి

**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్:** ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకం అమలులో భాగంగా పేదలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఆర్ పురం తాసిల్దార్ లోకనాథ్ పిళ్ళై తెలిపారు. మంగళవారం ఎస్ఆర్ పురం భారత్ గ్యాస్ కార్యాలయాన్ని సందర్శించారు ప్రభుత్వం మూడు దఫాలుగా ఈ ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తుందన్నారు. నవంబర్ 1 నుంచి మార్చి 31 వరకు మొదటి విడత, ఏప్రిల్ ఒకటి నుంచి ఆగస్టు వరకు రెండవ విడత,, రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఒక్కొక్క సిలిండర్ ఉచితంగా ఇస్తారన్నారు. లబ్ధిదారులు యధావిధిగా డబ్బులు ఇచ్చి సిలిండర్ కొనుకోవాలని. సిలిండర్ కొనుగోలు చేసిన 48 గంటల్లో పూర్తి డబ్బులు వారి ఖాతాలో జమ అవుతాయని అన్నారు. ప్రతి లబ్ధిదారుడు ఈ కేవైసీ తప్పకుండా చేసుకోవాలని, ఈ కేవైసీ ఉన్న వారికే పథకాలు అమలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్యాస్ డీలర్ ఝాన్సీ భాస్కర్ నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.



## బైకు అదుపుతప్పి వ్యక్తికి తీవ్ర గాయాలు



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** మండలం లోని 29 ఏ.చింత మాకులపల్లి గ్రామపంచాయతీ బయ్యప్పల్లికి చెందిన జగజ్జీవన్ రెడ్డి తన సొంత పనుల నిమిత్తం మదనపల్లి కి వెళ్ళి తిరుగు ప్రయాణం లో తను నడుపుచున్న ద్విచక్రవాహనం అదుపుతప్పి బోల్తా కొట్టినది.ఈ ప్రమాదంలో జగజ్జీవన్ రెడ్డి కి తీవ్రగాయాలయ్యాయి.అతన్ని స్థానికులు 108 వాహనం లో మదనపల్లి ఏరియా ఆసుపత్రికి చేర్చారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం, మెరుగైన చికిత్సకోసం తిరుపతికి కుటుంబ సభ్యులు తీసుకొని వెళ్ళారు.

## నేడు జరుగు రక్తదాన శిబిరానికి
# పోలీసులు అన్ని ఏర్పాట్లు

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు-2024 లో భాగంగా నేడు తనపల్లి క్రాస్ - ఫ్లై ఓవర్ పక్కన (దక్షిణం వైపున) ఉన్న తిరుచానూరు రాహుల్ కన్వెన్షన్ హాల్ నందు ఉదయం 8 గంటలకు పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రక్తదాన శిబిరాన్ని తిరుపతి పోలీసులు ఏర్పాటు చేస్తున్నారు.. దాన హృదయం గల దాతలు ఎవరైనా స్వచ్ఛందంగా ఈ కార్యక్రమములో పాల్గొని రక్తదానం చేయవచ్చును. ప్రజా సేవ, స్వచ్ఛంద సేవ అనుబంధ సంస్థలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని పోలీస్ శాఖ విజ్ఞప్తి చేస్తుంది. ప్రదేశం: రాహుల్ కన్వెన్షన్ హాల్ తనపల్లి రోడ్...తనపల్లి క్రాస్- ఫ్లై ఓవర్ పక్కన (దక్షిణం వైపున)..సమయం:30.10.2024 వ తేదీన 8:30 ఉదయం గంటల నుండి.

## జేబీ శ్రీనివాసులు పరామర్శించిన మంత్రి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత జేబీ శ్రీనివాస్ ను జిల్లా ఇన్చార్జి రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పరామర్శించారు. ఇటీవల జేబీ శ్రీనివాస్ తండ్రి మన్నెం కోటేశ్వరరావు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు మంగళవారం జెబి శ్రీనివాస్ నివాసానికి మంత్రి అనగాని సత్యప్రసాద్ వెళ్లి జేబీ శ్రీనివాస్ తండ్రి చిత్రపటానికి పుష్పాంజలు



కట్టించి నివాళులర్పించారు. జేబీ శ్రీనివాస్‌ను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, వూకా విజయ్ కుమార్, నైనార్ మహేష్ యాదవ్, రఘురాం, ఆకేపాటి సుభాషిని, డాక్టర్ పత్తిపాటి వివేక్ పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వ నమోదుపై సమావేశం

**వాకాడు, మేజర్‌న్యూస్:** గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం 4 గంటలకు కోట పట్టణంలోని షాదీమంజిల్ నందు సభ్యత్వం నమోదు కార్యక్రమంపై సమావేశం జరుగుతుందని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పేర్కొంది .కావున కోట,వాకాడు, చిట్టమూరు మండలాల పరిధిలోని క్లస్టర్,యూనిట్ ఇంచార్జ్ లు,గ్రామ పార్టీ అధ్యక్షులు,బూత్ కన్వీనర్లు అందరూ తప్పక పాల్గొనాలని, క్లస్టర్, యూనిట్ ఇంచార్జ్ వర్యులు మీ పరిధిలో ఉన్న వార్డ్,గ్రామ పార్టీ అధ్యక్షులను సమావేశంకు తప్పక తీసుకురావాలని కోరారు.

## మద్యం తాగి వాహనాలు నడిపిన వ్యక్తులకు అపరాధ రుసుం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మద్యం తాగి వాహనాలు నడిపిన పదిమంది వ్యక్తులను



శ్రీకాళహస్తి కోర్టులో శ్రీకాళహస్తి పట్టణం పోలీసులు హాజరుపరచగా వారికి ఒక్కొక్కరికి రూ. 10వేలు చొప్పున మొత్తం 1,00,000 లక్ష రూపాయలు ఫైన్ వేయడం జరిగిందని శ్రీకాళహస్తి పట్టణం సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.గోపి ఒక ప్రకటనలో తెలిపారు. 22 మందిపై శ్రీకాళహస్తి పట్టణం న్యూసెన్స్ యాక్ట్ కింద కేసులు నమోదు పరిచి కోర్టులో హాజరుపరచగా వారికి ఒక్కొక్కరికి 1000 రూపాయలు చొప్పున రూ. 22వేలు ఫైన్ వేయడం జరిగిందన్నారు.

## ఏపీఆర్ సెట్‌కు మలివిడత అడ్మిషన్లు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ఏపిఆర్ సెట్ 2023-24లో ర్యాంకులు పొందిన అభ్యర్థులకు మలివిడత పిహెచ్.డి.అడ్మిషన్ల ప్రక్రియ నవంబర్ 1నుంచి ప్రారంభించనున్నట్లు ఏపిఆర్ సెట్ ఛైర్మన్ ఆచార్య కె.రామ్మోహన్ రావు, కన్వీనర్ ఆచార్య పి.సి.వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఇన్చార్జి చైర్మన్ ఆధ్వర్యంలో వారి కార్యాలయంలో నిర్వహించిన అడ్వెంచరీ కమిటీ సమావేశం అనంతరం వివరాలను తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని 17 విశ్వవిద్యాలయాలో సైన్స్, ఆర్ట్స్, మేనేజ్మెంట్, ఇంజనీరింగ్, ఫార్మసీ వంటి కోర్సుల్లో పిహెచ్.డి. (పార్ట్ టైం, ఫుల్ టైం) 2566 సీట్లకు గాను మొదటి దశలో 2005 మందికి సీట్ల కేటాయింపు చేపట్టామని తెలిపారు. అయితే మొదటి దశలో సీట్లు పొందిన వారిలో 1672 మంది వివిధ విశ్వవిద్యాలయాల్లో రిపోర్టు చేశారని, తొలి విడత అడ్మిషన్ల ప్రక్రియ అనంతరం మిగిలిన 894 పిహెచ్.డి. సీట్లకు మలివిడత అడ్మిషన్ల ప్రక్రియ నవంబర్ 1 నుంచి ప్రారంభమవుతుందన్నారు. తొలి విడతలో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు మరలా రిజిస్ట్రేషన్ చేసుకోవలసిన అవసరం లేదని, ఇప్పటికీ రిజిస్ట్రేషన్ చేసుకోని అభ్యర్థులకు మరో అవకాశం మలివిడత అడ్మిషన్ల ద్వారా లభిస్తుందన్నారు. మరిన్ని వివరాలకు అభ్యర్థులు వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

## విద్యా దీవెన బిల్లులు విడుదల చేయండి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న విద్యా దీవెన. వసతి దీవెన బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తొట్టంబేడు తహశీల్దార్ కార్యాలయం వద్ద విద్యారంగ సమస్యలుపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. సందర్భంగా ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు గురవయ్య మాట్లాడుతూ విద్యా దీవెన, వసతి దీవెన బిల్లులు 3480 కోట్ల మేర పేరుకుపోవడంతో పేద విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. తల్లికి వందనం పథకం సొమ్ము ఎప్పుడు అమ్మల ఖాతాల్లో జమవుతాయో తెలియకుందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం విద్యారంగ సమస్యలపై పట్టీపట్టనట్లు వ్యవహరిస్తుందని మండిపడ్డారు. డిగ్రీ విద్యలో మేజర్, మైనర్ విధానాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు పరచాలని కోరారు. యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులు భర్తీ చేయాలని సూచించారు. హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలనీ, మెస్ చార్జీలు నెలకు రూ. 3 వేలు రూపాయలు ఇవ్వాలని కోరారు. జీవో నెం. 77 రద్దు పరచి పీజీ విద్యార్థులకు కూడా ఫీజు రియంబర్స్ మెంట్ వర్తింపజేయాలని సూచించారు. మెడికల్ కళాశాలను ప్రైవేటుపరం చేయరాదనీ. సెల్ఫ్ ఫైనాన్స్ విధానాన్ని రద్దు పరచాలని డిమాండ్ చేశారు. డేవిడ్, నాగరాజు, గంగాధర్. శ్యామ్, భువనేష్, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు ఘన సత్కారం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లా ఇన్చార్జి రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు ఘన సత్కారం లభించింది. మంత్రి రెండు రోజులు పర్యటనలో భాగంగా తెలుగుదేశం పార్టీ నియోజక వర్గ ఇన్చార్జి నన్నూరు సుగుణమ్మ మరి నివాసానికి ఆహ్వానించారు. సుగుణమ్మ ఆహ్వానం మేరకు మంగళవారం వారి నివాసానికి చేరుకున్న మంత్రి టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వివిధ రాజకీయ అంశాలపై సుదీర్ఘంగా సుగుణమ్మ కుటుంబ సభ్యులు, నియోజకవర్గ నాయకులతో మంత్రి చర్చించారు. మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను సుగుణమ్మ, నియోజకవర్గ టిడిపి నేతలు, సుగుణమ్మ కుటుంబ సభ్యులు శ్రీవారి చిత్రపటాన్ని కింద ప్రసాదాలను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జలు సుధీర్ రెడ్డి, పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, కార్పొరేటర్ ఆర్ సి మునికృష్ణ, బిఎల్ సంజయ్, కీర్తి, బ్యాంకు శాంతమ్మ, ఊట్ల సురేందర్ నాయుడు టిడిపి మహిళలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## టాస్క్ ఫోర్సు ఉద్యోగులతో ఎస్పీ దర్బార్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సు ఉద్యోగులతో టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ శ్రీనివాస్ మంగళవారం దర్బార్ నిర్వహించారు. టాస్క్ ఫోర్సు ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు ఎస్పీ దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలా తిరుపతి ఉద్యోగులతో పాటు, టాస్క్ ఫోర్సు సబ్ కంట్రోల్ కార్యాలయాలు కడప, సానిపాయ, రైల్వే కోడూరు సిబ్బంది జూమ్ ద్వారా దర్బార్‌లో పాల్గొన్నారు.



ఈ కార్యక్రమంలో ఎస్పీ పీ.శ్రీనివాస్ మాట్లాడుతూ విధి నిర్వహణలో పాటించాల్సిన నిబంధనలు గురించి వివరించారు. ఉద్యోగులు పొరబాట్లకు తావు లేకుండా, ఏ విధంగా విధులు నిర్వహించాలనే అంశంపై దిశానిర్దేశం చేశారు. అరుదైన ఎర్రచందనాన్ని శేషాచలం అడవుల్లో సంరక్షించడం ఉద్యోగుల బాధ్యతగా పేర్కొన్నారు. అటవీ శాఖతో సమన్వయం చేసుకోవడంపై ఆయన కీలక సూచనలు ఇచ్చారు. దీని తర్వాత ఉద్యోగుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగులు తమ సమస్యలను తెలియజేయగా, అప్పటికప్పుడే కొన్ని సమస్యలు పరిష్కరించారు. ఈ సమావేశంలో డీఎస్పీ బాలిరెడ్డి, ఎసీఎఫ్ శ్రీనివాస్, ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డి, సీఐ సురేష్ కుమార్, ఎఫ్ఆర్ఓలు, ఆర్ఎస్ఐలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వ్యవసాయ అధికారిగా బాధ్యతలు చేపట్టిన కిరణ్

**తడ, మేజర్‌న్యూస్:** మండల నూతన వ్యవసాయాధికారిగా మంగళవారం కిరణ్ బాధ్యతలు చేపట్టారు గతంలో వ్యవసాయ అధికారిగా పనిచేసిన కాంచన తడ నుండి బదిలీ అయ్యారు. వారి స్థానంలో నెల్లూరు జిల్లా విడవలూరు మండలంలో పనిచేస్తున్న కిరణ్‌ను తడకు బదిలీ చేశారు. మండల వ్యవసాయ అధికారి కిరణ్ మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ సలహాలు సూచనలు అందజేస్తానని ప్రతి రైతు తమ పంటను ఈ క్రాప్ నమెదు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన పంట బీమా ప్రతి రైతు బ్యాంకు ద్వారా రుణం పొందేటప్పుడు బీమా



నమోదు చేసుకోవాలని పంట అతివృష్టి అనావృష్టి వల్ల దెబ్బతిన్న సమయంలో బీమా వర్తిస్తుందని అందువల్ల ప్రతి రైతు బీమా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోరారు అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్నదాత సుఖీభవ పథకానికి లబ్ధిదారుల వివరాలను పరిశీలించేందుకు రైతు యొక్క ఆధార్ కార్డు బ్యాంకు అకౌంట్ బుక్ పట్టాదార్ పాస్బుక్ జిరాక్స్ వ్యవసాయ అధికారులకు అందజేయాలని రైతులను కోరారు వ్యవసాయ అధికారి కిరణ్ మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా అండగుండాల, అక్కంపేట గ్రామాలలో రైతులతో సమావేశమై సూచనలు సలహాలు తెలియజేశారు.

# సంస్కృతి వర్సిటీలో ధన్వంతరి జయంతి మహోత్సవం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో ధన్వంతరి జయంతిని పురస్కరించుకుని మంగళవారం ధన్వంతరి విగ్రహం వద్ద పూజలు నిర్వహించి, ధన్వంతరి మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వవిద్యాలయం అకాడమిక్ డీన్ ప్రొ.రజనీకాంత్ శుక్లా, విశ్వవిద్యాలయం ఇన్చార్జి రిజిస్టార్ ప్రొ.ఆర్జే రమాశ్రీ పాల్గొని ధన్వంతరి విగ్రహానికి పూజలు చేసి జయంతిని ఘనంగా చేపట్టారు. అకాడమిక్ డీన్ ప్రొ. రజనీకాంత్ శుక్లా మాట్లాడుతూ ధన్వంతరి చెప్పిన విశేషాలను మనం దైనందిన జీవితంలో ఆచరించి విభిన్న రోగాలను నివారించవచ్చు అని తెలియజేశారు. అనంతరం రిజిస్టర్ ప్రొ.ఆర్జే రమాశ్రీ మాట్లాడుతూ ధన్వంతరిని ఫాదర్ ఆఫ్ ఆయుర్వేదగా వ్యవహరించడం జరుగుతుందని, ఆయన చెప్పిన ఆయుర్వేద విషయాలను మనం నిత్యజీవితంలో అనుసరించినట్లయితే ఈ ఆధునిక కాలంలో ఉన్నటువంటి రకరకాల రోగాలకు నివారణ లభిస్తుందని, అందువల్ల అందరూ కూడా సంస్కృత భాషలో చెప్పినటువంటి ఆయుర్వేద శాస్త్రాన్ని అనుసరిస్తూ చక్కటి ఆరోగ్యాన్ని సంపాదించుకుంటూ ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం హెల్త్ సెంటర్ వైద్యులు డా.బి.బాల దత్తాత్రేయ, స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ డీన్ ప్రొ.ఎన్.లతా, డీన్ ఆఫ్ స్టూడెంట్స్ వెల్ఫేర్ ప్రొ.దక్షిణామూర్తి శర్మ, శిక్ష విభాగం అధ్యక్షురాలు ప్రొ.కె.కాదాంబిని, ఆయుర్వేద డాక్టర్ చిరంజీవి, డా.శ్వేత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## సీఎం నిధికి పది లక్షలు విరాళం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్య మంత్రి సహాయ నిధికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పది లక్షల రూపాయలను విరాళంగా ఇచ్చారు. ఈ మేరకు మంగళవారం విజయవాడలోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు విరాళ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభినందించారు. సేవా దృక్పథం దాటుకున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకర్రావు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కల్లూరు నాగరాజ్ గౌడ్, వివిధ జిల్లాల బీసీ సంఘాల అధ్యక్షులు బీసీ సంక్షేమ నాయకులు పాల్గొన్నారు.

## బాణసంచా దుకాణాల తనిఖీ

**రేణిగుంట మేజర్ న్యూస్:** బాణసంచా దుకాణాలు సందర్శించి తనిఖీలు చేపట్టిన రేణిగుంట తాసిల్దార్ శ్యామ్ ప్రసాద్. మంగళవారం రేణిగుంట మండలంలో బాణసంచా దుకాణాలు సందర్శించి అనంతరం ఆయన మాట్లాడుతూ దుకాణా యజమానులుకు పలు సూచనలు జారీ చేశారు.



## కన్నుల పండుగగా సైన్స్ ఎగ్జిబిషన్..

### విద్యార్థుల ఆవిష్కరణలు అద్భుతం




**సూళ్లూరుపేట మేజర్ న్యూస్:** నేటి బాలలే రేపటి పౌరులు అంటారు.. కానీ నేటి బాలలే రేపటి సైంటిస్టులు కూడా అవుతారని స్కూల్ ఫాదర్ టి. జోషి ప్ అన్నారు . పాఠశాల విద్యార్థులు కొత్త తరం సృజనాత్మకత ఆలోచనలు వెలికి తీసే ప్రయత్నం నిరంతరం జరుగుతూనే ఉంటుందని అందులో భాగంగా సూళ్లూరుపేట పట్టణంలోని వి.ఎస్.ఎస్.సి. హోలీ క్రాస్ హైస్కూల్ లో సైన్స్ ఎగ్జిబిషన్ కన్నుల పండుగగా సాగింది. ఎగ్జిబిషన్‌లో వివిధ తరగతులకు చెందిన పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. ఫాదర్ ఆధ్వర్యంలో మంగళవారం సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమం వివిధ విభాగాల్లో చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షీలా వైలేట్. ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నందీశ్వరునికి ప్రత్యేక పూజలు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని డిఆర్ అండ్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రములో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత కొండ మల్లీ శ్వర స్వామి ఆలయములో నందీశ్వరునికి మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ప్రదోష కాల పూజలు అత్యంత వైభవంగా జరిపించారు. నందీశ్వరునికి అలంకరణ, హారతి, పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు ప్రదోషకాల పూజకు హాజరై నందీశ్వరుని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.



# బలిజలకు రాజకీయ అవకాశాలు కల్పించాలి

### - కన్వీనర్ చెన్న శివప్రసాద్ డిమాండ్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** వ్యవసాయం ప్రధాన వృత్తిగా సాగుతూ అన్ని రంగాలలో వెనుకబడిన బలిజలకు ప్రాతిపదికన రాజకీయ, అధికార వ్యవస్థల్లో అవకాశాలు కల్పించి అదుకోవాలని బలిజ సామాజిక న్యా సాధన వేదిక కన్వీనర్ చెన్న శివప్రసాద్, ప్రతినిధి పొనగంటి భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బలిజల సామాజిక న్యాయ సాధన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం ఓ ప్రైవేటు హొటల్లో గ్రేటర్ రాయలసీమ కాపు, తెలగ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా బలిజల పలు సమస్యలపై చర్చించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రాయలసీమ ఆరు ఉమ్మడి జిల్లాల్లో సుకుమ 40 లక్షలకుపైగా వివిధ పేర్లతో బలిజ సామాజి వర్గం ఉందన్నారు. సుమారు నాలుగు దశాబ్దాల క్రితం బలిజలకు విద్యా, ఉద్యోగఅవకాశాల్లో అమలైన రిజర్వేషన్లు ప్రస్తుతం బలిజలకు దూరమయ్యాయని పేర్కొన్నారు. ఫలితంగా బలిజ సామాజిక వర్గం ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలకు దూరమై వెనుకబాటుతనంతో బతుకులు వెల్లదీస్తున్నారన్నారు. గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం విజయంలో బలిజలు ప్రధాన పాత్ర పోషించారని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి పథకాలలో కూడా బలిజలకు చాటా అందకపోవడం శోచనీయమన్నారు. రాజ్యాంగతం కల్పించిన సహజ న్యాయం. సామాజిక న్యాయం సూత్రాలు కూడా బలిజలకు అమలు కావటం లేదన్నారు. రిజర్వేషన్లు లేకపోవడంతో ఓపెన్ కాంపిటీషన్ పోటీ పడలేని పరిస్థితి బలిజ విద్యార్థులకు శాపంగా మారిందని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం బలిజ సామాజిక వర్గం పట్ల స్పందించి వారికి రాజకీయ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లాలో జనాభా



నిష్పత్తి మేరకు బలిజ సామాజిక వర్గానికి నామినేటెడ్ పదవులు కల్పించాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎంపీపీ, జెడ్పీ వైస్ పోస్టుల్లో కనీసం 12 శాతం స్థానాలు కేటాయించాలన్నారు. గ్రేటర్ రాయలసీమలోని బలిజల సంక్షేమం. అభివృద్ధి కోసం ప్రత్యేక బలిజ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. గాజుల బలిజ, పెరిక బలిజ, ఈడిగ బలిజ, వాడ బలిజలకు కుల ధృవీకరణ పత్రాలను తిరిగి జారీ చేసి రిజర్వేషన్ వర్తింప వేయాలని డిమాండ్ చేశారు. వివిధ హాస్టల్స్, గురుకుల ఆశ్రమ పాఠశాలలు, కళాశాలలు, స్టడీ సర్కిల్స్ లో బలిజ విద్యార్థులకు అడ్మిషన్లు కల్పించాలని తెలిపారు. కాపు భవన్లనుసత్వరం పూర్తి చేసి వాటి నిర్వహణకు కులస్థులతో కమిటీలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బలిజల సామాజిక న్యాయ సాధన వేదిక ప్రతినిధులు వైసీ. చక్రధర్, జి.దొరబాబు వరదరాజులు, జీఎస్.ప్రసాద్, డాక్టర్ పీఎస్. కరుణానిధి, సి.క్రిష్ణయ్య, ఆరణి బాలాజి, డీవీ.గిరి, తులసీరాం, విశ్వనాథ్, వెంకటేష్, వివిధ జిల్లాల బలిజ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన తెదేపా నాయకులు

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** పూతలపట్టు నాయుడుపేట ఎన్ హెచ్ 71 జాతీయ రహదారి మార్గ మధ్యలో నేలబల్లి రోడ్డు నందు తిరుపతి జిల్లా ఇంచార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ ని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు తిరుపతి జిల్లాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం తిరుపతికి చేరుకున్న జిల్లా ఇంచార్జి మంత్రి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి,పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి తెలుగుదేశం పార్టీ నాయకులను కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించారు, సూళ్లూరుపేట నియోజకవర్గంలోని పెళ్లకూరు మండల పలు అంశాలపై చర్చించారు, ఈ కార్యక్రమంలో వట్టికుండల శేఖర్ నాయుడు, సిద్దుల నాయుడు, యుగంధర్, పాలచూరు నరేంద్ర,పరుశు రాం,చంద్ర,రామ్ తదితరులు పాల్గొన్నారు.

